# నివాస్ న్యూస్

తెలుగు దిన పత్రిక

సంపుటి : 01 సంచిక : 336 ఎడిటర్ : బజ్జూర్ల శ్రీనివాస్, ప్రకాష్ జాదవ్, శనివారం.05.04.2025 పేజీలు :6 వెల : రూ.4



## రిపోర్టర్లు కావలెను

నివాస్ న్యూస్ దినపత్రికలో పనిచేయుటకు తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాలలో అన్ని జిల్లాల వారీగా స్టాఫ్ క్రైమ్ రిపోర్టర్లు నియోజక వర్గాల వారీగా ఆర్ సి ఇన్‌చార్జిలు మరియు రిపోర్టర్లు కావలెను

ఫోన్ నెంబర్ : 8099995078 97058 52875

నివాస్ న్యూస్ డిజిటల్ పేపర్ కోసం స్కాన్ చేయండి


## ఇష్టం వచ్చినట్లు మాట్లాడటానికి ఇదేం సినిమా కాదు ప్రకాశ్ రాజ్



ఆంధ్రప్రదేశ్ నివాస్ న్యూస్ ఏప్రిల్ 4

రాజకీయాల్లోకి వచ్చిన సమయంలో ప్రజా సమస్యల గురించి మాట్లాడిన పవన్ కల్యాణ్, అధికారంలోకి వచ్చాక మాత్రం వాటిపై దృష్టిపెట్టడం లేదని నటుడు ప్రకాశ్ రాజ్ అన్నాడు. "ఇష్టమొచ్చినట్లు మాట్లాడటానికి ఇదేం సినిమా కాదు. అధికారంలో ఉండి ప్రజల సమస్యలను పరిష్కరించకుండా సమయం ఎందుకు వృథా చేస్తున్నారు?" అని ప్రకాశ్ రాజ్ ప్రశ్నించారు. సనాతన ధర్మానికి తాను వ్యతిరేకిని కాదన్నారు.

## మరో 48 గంటలు భారీ వర్షాలు.. వాతావరణ శాఖ అలర్ట్.


హైదరాబాద్ నివాస్ న్యూస్

ఏప్రిల్ 4 అకాల వర్షాల వల్ల హైదరాబాద్ నగరంలో ఉత్పన్నమైన పరిస్థితులను ఎదుర్కొనడానికి అప్రమత్తంగా ఉండాలని ముఖ్యమంత్రి ఎ.రేవంత్ రెడ్డి అధికారులను ఆదేశించారు. భారీ వర్షంతో నగరంలోని పలు లోతట్టు ప్రాంతాలు జలమయం కావడం, ఈదురుగాలుల కారణంగా తలెత్తిన పరిస్థితుల్లో ప్రజలు ఇబ్బందులు పడకుండా తక్షణ సహాయక చర్యల కోసం అన్ని శాఖల అధికారులు అప్రమత్తంగా ఉండాలని చెప్పారు. నగరంలో పరిస్థితిని ఎప్పటికప్పుడు సమీక్షించాలని రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతి కుమారిని ఆదేశించారు. లోతట్టు ప్రాంతాల్లో ప్రజలు ఇబ్బంది పడకుండా తగిన జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. రోడ్లపై నీరు నిలిచిన ప్రదేశాల్లో వెంటనే తగిన చర్యలు తీసుకోవాలని, ట్రాఫిక్ సమస్య తలెత్తకుండా, విద్యుత్ అంతరాయాలు లేకుండా జీహెచ్‌ఎంసీ, పోలీసు, హైడ్రా విభాగాలు సమన్వయంతో పనిచేయాలని ఆదేశించారు. విద్యుత్ సరఫరా నిలిచిపోయిన ప్రాంతాల్లో వెంటనే సమస్యను పరిష్కరించి సరఫరాను పునరుద్ధరించాలని చెప్పారు. జలమయమైన కాలనీల్లో ప్రజలకు



అవసరమైన సహాయక చర్యలు చేపట్టాలని అన్నారు. పోలీసులు క్షేత్రస్థాయిలో ఉండి ట్రాఫిక్ సమస్యను ఎక్కడికక్కడ పరిష్కరించాలని చెప్పారు. పలు జిల్లాల్లో కూడా వర్షాలు, ఈదురుగాలులు, వడగండ్లు పడుతున్నందున జిల్లా కలెక్టర్లు, పోలీసు యంత్రాంగం, ఇతర అన్ని శాఖల అధికారులు అప్రమత్తంగా ఉండాలని ఆదేశించారు.అత్యధిక వర్షపాతం నమోదైన టాప్ 100 ప్రాంతాల్లో 90 వరకు హైదరాబాద్లోనే ఉన్నాయి. అత్యధికంగా యాదాద్రి భువనగిరి జిల్లా నారాయణపూర్లో 9.8 సెం.మీ. వర్షపాతం నమోదు అయినట్లు అధికారులు తెలిపారు. ఆ తర్వాత హైదరాబాద్లోని హిమాయత్నగర్లో 9.6, డబీర్పురాలో 9.45, సరూర్నగర్లో 9.35, నాంపల్లిలో 9.43, ముషీరాబాద్లో 9.43 సెం.మీ వర్షపాతం నమోదయింది. ఇదిలా ఉండగా.. నేడు హైదరాబాద్లో మోస్తరు నుంచి భారీ వర్షాలు పడే అవకాశం ఉ ందని, రాష్ట్రవ్యాప్తంగా 40 నుంచి 50 కి.మీ. వేగంతో ఈదురుగాలులు వీస్తాయని పేర్కొంది. రాష్ట్ర వ్యాప్తంగా మరో రెండ్రోజుల పాటు భారీ వర్షాలు కురుస్తాయని వాతావరణ శాఖ తెలిపింది. యాదాద్రి, రంగారెడ్డి, జనగామ, మహబూబ్నగర్, నాగర్కర్నూల్, వనపర్తి, నారాయణపేట, జోగులాంబ గద్వాల, భూపాలపల్లి, భద్రాద్రి, ములుగు, ఖమ్మం, సంగారెడ్డి, మెదక్, కామారెడ్డి, హైదరాబాద్, మేడ్చల్, వికారాబాద్, దిలాబాద్, కుమ్రంభీమ్ ఆసిఫాబాద్, నిర్మల్, నిజామా బాద్, నల్గొండ, సూర్యాపేట, వరంగల్, హనుమకొండ, సిద్దిపేట జిల్లాలో భారీ వర్షం ఉంటుందని హైదరాబాద్ వాతావరణ శాఖ వెల్లడించింది. ఆయా జిల్లాలకు ఎల్లో అలర్ట్ కూడా జారీ చేసింది.

## అమరావతిలో రూ.600 కోట్లతో ఎన్టీఆర్ ఐకాన్



అమరావతి నివాస్ న్యూస్ ఏప్రిల్ 4

ఏపీ రాజధాని అమరావతిలో మరో కీలక నిర్మాణానికి ముందడుగు పడింది. ప్రవాసాంధ్రుల కోసం ఏపీఎన్ఆర్టీ సొసైటీ సంస్థ 'ఎన్ఆర్ ఐకాన్' పేరుతో మూడు దశల్లో (5 ఎకరాల విస్తీర్ణం) 36 అంతస్తుల భారీ భవనానికి సంబంధించి ఫౌండేషన్ నిర్మాణానికి టెండర్లు పిలిచింది. దాదాపు రూ.600 కోట్ల అంచనా వ్యయంతో జంట టవర్లుగా దీన్ని నిర్మించనున్నారు. ఇందులో నివాస ఫ్లాట్లను, కార్యాలయ ప్రాంతాన్నీ వారికే విక్రయిస్తారు.

## ఏపీలో రూ.1.35 లక్షల కోట్లతో స్టీల్ ప్లాంట్: మంత్రి పార్థసారథి





అనకాపల్లి నివాస్ న్యూస్ ఏప్రిల్ 4

ఏపీలోని అనకాపల్లి జిల్లాలో రూ.1.35 లక్షల కోట్ల పెట్టుబడితో మెస్సర్స్ ఆర్సెలార్ మిట్టల్ నిప్పాన్ స్టీల్ ప్లాంట్ ఏర్పాటు కానున్నట్లు మంత్రి పార్థసారథి తెలిపారు. రెండు దశల్లో 17.8 మిలియన్ టన్నుల స్టీల్ ఉత్పత్తి చేసే లక్ష్యంతో నిర్మాణం జరుగుతుందన్నారు. మొదటిదశలో రూ.55,964 కోట్ల పెట్టుబడి, రెండో దశలో రూ.80వేల కోట్ల పెట్టుబడితో నిర్మాణాలు జరుగుతాయని అన్నారు. వీటి ద్వారా 55 వేల ఉద్యోగాలు లభిస్తాయని అంచనా వేశారు.

## బంగ్లాదేశ్ ప్రధాన సలహాదారుడు యూనస్‌తో ప్రధాని మోదీ భేటీ


హైదరాబాద్ నివాస్ న్యూస్ ఏప్రిల్ 04

థాయిలాండ్‌లో జరిగిన బిమ్‌స్టెక్ శిఖరాగ్ర సమావేశాల సందర్భంగా ప్రధానమంత్రి నరేంద్ర మోదీ బంగ్లాదేశ్ తాత్కాలిక ప్రధాన సలహాదారు ముహమ్మద్ యూనస్‌తో సమావేశమయ్యారు. శుక్రవారం థాయిలాండ్‌లో జరిగిన బిమ్‌స్టెక్ శిఖరాగ్ర సమావేశాల సందర్భంగా ప్రధానమంత్రి నరేంద్ర మోడీ బంగ్లాదేశ్ తాత్కాలిక ప్రధాన సలహాదారు ముహమ్మద్ యూనస్‌తో సమావేశమయ్యారు. బంగ్లాదేశ్ మాజీ ప్రధాని షేక్ హసీనా పదవీచ్యుతు రాలైన తర్వాత రెండు దేశాల నాయకులు ముఖా ముఖిగా కలవడం ఇదే మొదటిసారి. గత సంవత్సరం నుండి, దేశవ్యాప్తంగా హింసాత్మక ప్రదర్శనలు చెలరేగడంతో బంగ్లాదేశ్ అల్లకల్లోలంగా మారింది. హసీనా భారత దేశంలో ఆశ్రయం పొందాల నే నిర్ణయం రెండు దేశాల మధ్య దౌత్య సంబంధాలు క్షీణించడానికి దారితీసింది, అవినీతి కేసులో ఆమెను విచారించడానికి ఆమెను అప్పగించాలని ఢాకా డి మాండ్ చేసింది. యూనస్ కార్యాలయం తన అధికారిక హ్యాండిల్‌లో ప్రధాని మోదీతో జరిగిన సమావే శానికి సంబంధించిన వివరాలను పంచుకుంది. శుక్రవారం థాయిలాండ్ లోని బ్యాంకాక్‌లో జరిగే ఆరవ బిమ్‌స్టెక్ సమ్మిట్ సందర్భంగా ప్రధాన సలహా దారు ప్రొఫెసర్ ముహమ్మద్ యూనస్ మరియు భారత ప్రధాన మంత్రి ద్వైపాక్షిక సమావేశంలో పాల్గొంటారు" అని కార్యాలయం ఒక ప్రకటనలో రాసింది. సమావేశంలో, యూనస్ తీస్తా జల ఒప్పందం, హసీనా భారతదేశంలో ఆశ్రయం పొందడం మరియు ఇటీవలి నెలల్లో భారతదేశం-బంగ్లాదేశ్ సరిహద్దులో జరిగిన ఘర్షణలను లేవనెత్తారు. తీస్తా నది భారతదేశం మరి యు బంగ్లాదేశ్ పంచుకునే నదులలో ఒకటి మరియు నది నీటిని ఎలా పంచుకో



వాలో ఒక ఒప్పందం దశా బ్దానికి పైగా పెండింగ్‌లో ఉంది. ఒప్పందం కుదరకపోవడానికి ఒక కారణం పశ్చిమ బెంగాల్ ముఖ్యమంత్రి మమతా బెనర్జీ ఈ ఒప్పందానికి సంబంధించిన చాలా ప్రతిపాదనలను వ్యతిరే కించడం. బ్యాంకాక్‌లో జరిగిన 20వ బిమ్‌స్టెక్ మంత్రివర్గ సమావేశంలో జైశంకర్ ప్రసంగిస్తూ. ముఖ్యంగా మన ఈశాన్య ప్రాంతం బిమ్‌స్టెక్ కనెక్టివిటీ హబ్‌గా అభివృద్ధి చెందుతోంది, అనేక రోడ్లు, రైల్వేలు, జలమార్గాలు, గ్రిడ్‌లు మరియు పైప్‌లైన్‌ల నెట్‌వర్క్‌తో ఇది అభివృద్ధి చెందుతోంది. త్రైపాక్షిక రహదారి పూర్తి కావడం వల్ల భారతదేశం యొక్క ఈశాన్య ప్రాంతం పసిఫిక్ మహాసముద్రంతో అనుసం ధానించబడుతుంది, ఇది నిజంగా గేమ్-ఛేంజర్‌గా మారుతుంది,అని అన్నారు.

## ఏపీ సచివాలయంలో అగ్నిప్రమాదం



ఆంధ్రప్రదేశ్ నివాస్ న్యూస్ ఏప్రిల్

ఏపీ సచివాలయం రెండో బ్లాక్‌లో చెలరేగిన మంటలు బ్యాటరీలు ఉంచే ప్రాంతంలో ప్రమాదం జరిగింది. వెంటనే ఎస్పీఎఫ్ సిబ్బంది ఫైర్ సిబ్బందికి సమాచారం ఇచ్చారు. హుటాహుటిన చేరుకుని మంటలార్పిన అగ్నిమాపక సిబ్బంది. ప్రమాదానికి గల కారణాలపై భద్రతా సిబ్బంది దర్యాప్తురెండో బ్లాక్‌లోనే డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్, ఆర్థిక మంత్రి పయ్యావుల కేశవ్, పౌరసరఫరాల శాఖ మంత్రి నాదెండ్ల మనోహర్, టూరిజం మంత్రి కందుల దుర్గేష్, దేవాదాయ శాఖ మంత్రి ఆనం రామనారాయణరెడ్డి, మున్సిపల్ శాఖ మంత్రి నారాయణ, హోం మంత్రి వంగలపూడి అనిత పేషీలు ఉన్నాయి. తెల్లవారుజామున అగ్నిప్రమాదం జరగడంతో సిబ్బంది ఎవరూ కార్యాలయం లోపల లేరని సమాచారం. ఈ సంఘటనకు సంబంధించి పూర్తి వివరాలు తెలియాల్సి ఉంది.

## ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్రంలో భారీగా పెరిగిన మద్యం అమ్మకాలు




ఆంధ్రప్రదేశ్ నివాస్ న్యూస్ ఏప్రిల్ 4

ఏపీ రాష్ట్రంలో మద్యం అమ్మకాలు పెరిగి, రూ.30 వేలకు కోట్లకు పైగా బిజినెస్ జరిగింది. 2024-25లో సగటున రోజుకు రూ.83.38కోట్ల విలువైన మద్యం తాగేశారు. అయితే ప్రభుత్వం లిక్కర్ ధర తగ్గించడంతో అమ్మకాలు పెరిగినా రాబడి పెద్దగా లేదు. దీంతో గతేడాదితో పోలిస్తే విక్రయాల్లో 9.1 శాతం పెరుగుదల కనిపించినా.. విలువ 0.34 శాతం మాత్రమే పెరిగింది. అత్యధికంగా కర్నూలు, అత్యల్పంగా కడప జిల్లాలో అమ్మకాలు జరిగాయి.

## దక్షిణ కొరియా అధ్యక్షుడు యూన్‌పై వేటు

నివాస్ న్యూస్ ప్రతినిధి

సియోల్: అభిశంసనకు గురైన దక్షిణ కొరియా అధ్యక్షుడు యూన్ సుక్ యోల్‌ను ఆ పదవి నుంచి తొలగిస్తూ ఆ దేశ రాజ్యాంగ ధర్మాసనం తీర్పు ఇచ్చింది. గత ఏడాది డిసెంబర్‌లో మార్షియల్ చట్టాన్ని ప్రయోగించినందుకు యూన్ సుక్ యోల్‌కు వ్యతిరేకంగా నిరసనలు వెల్లువెత్తాయి. ఆయనపై పార్లమెంట్‌లో అభిశంసన జరిగింది. అభిశంసనలో ఓడిన యూన్‌ను ఆఫీసు నుంచి తప్పిస్తూ రాజ్యాంగ కోర్టు శుక్రవారం ఆదేశాలు ఇచ్చింది. రాజ్యాంగ కోర్టు తాత్కాలిక చీఫ్ మూన్ యుంగ్ బే ఇచ్చిన ఆదేశాలను జాతీయ టివిలో ప్రసారం చేశారు. దీంతో ప్రజలు సంబరాల్లో తేలారు. యూన్‌పై అభిశంసనను 8 మంది సభ్యులున్న రాజ్యాంగ కోర్టు బెంచ్ సమర్థించింది. యూన్ సుక్ యోల్ రాజ్యాంగాన్ని ఉల్లంఘించి మార్షియల్ చట్టాన్ని విధించినట్లు మూన్ తెలిపారు. అభిశంసనకు గురైన వెంటనే యూన్ సుక్ యోల్‌ను జైలుకు తరలించారు. గత నెలలో జైలు నుంచి విడుదలయ్యారు. సియోల్‌లోని ఒక కోర్టు యూన్ అరెస్టును రద్దు చేసిన నేపథ్యంలో ఆయనకు నిర్బంధం నుంచి విముక్తి లభించింది. గత డిసెంబరులో సైనిక పాలన విధిస్తూ యూన్ వెలువరించిన ఆదేశాలు దక్షిణ కొరియాలో పెను సంక్షోభాన్ని సృష్టించిన సంగతి తెలిసిందే.

## మరో నెల రోజుల పాటు ముంబైలోనే కొడాలి నాని

ఆంధ్రప్రదేశ్ నివాస్ న్యూస్

ఏప్రిల్ 42న ముంబైలో దాదాపు 10 గంటలపాటు నానికి శస్త్రచికిత్స ప్రస్తుతం వైద్యుల పర్యవేక్షణలో ఉన్న నాని ఆయన అవయవాలన్నీ బాగానే స్పందిస్తున్నాయన్న వైద్యులు వైసీపీ నాయకుడు, కృష్ణా జిల్లా గుడివాడ మాజీ ఎమ్మెల్యే కొడాలి వెంకటేశ్వరరావు (నాని) మరో నెల రోజులపాటు ముంబైలోనే ఉ ండనున్నారు. వారం రోజులుగా ఆయన గ్యాస్ట్రిక్ సమస్యలతో బాధపడుతున్నారు. దీంతో హైదరాబాద్ గచ్చిబౌలిలోని ఏఐజీ ఆసుపత్రిలో చేరారు. ఈ క్రమంలో ఆయన గుండెలో సమస్యలు ఉన్నట్టు గుర్తించారు. మూడు వాల్వులలో సమస్యలు ఉన్నాయని నిర్ధారించారు. స్టంట్ వేయడం కానీ, బైపాస్ సర్జరీ కానీ చేయాలని వైద్యులు సూచించారు. దీంతో మెరుగైన చికిత్స కోసం ఆయనను ముంబైకి తరలించారు. ముంబైలోని ఏషియన్ హార్ట్‌కేర్ ఇనిస్టిట్యూట్‌లో మొన్న



(2న) నిర్వహించిన బైపాస్ సర్జరీ విజయవంతమైంది. ఆసుపత్రి చీఫ్ సర్జన్ రమాకాంత్ పాండే దాదాపు 8 నుంచి 10 గంటలపాటు శస్త్రచికిత్స నిర్వహించారు. ఈ నేపథ్యంలో కొన్ని రోజులపాటు ఆయన ఐసీయూలో వైద్యుల పర్యవేక్షణలో ఉ ంటారు. ఆయన అవయవాలన్నీ సరిగానే పనిచేస్తున్నాయని, మరో నెల రోజులపాటు ఆయన ముంబైలోనే ఉంటారని వైసీపీ జిల్లా అధ్యక్షుడు మండలి హనుమంతరావు తెలిపారు.

# బాలల హక్కుల పరిరక్షణ కమిషన్ చైర్ పర్సన్ గా మాజీ ఎమ్మెల్యే సీతా దయాకర్ రెడ్డి.



నివాస్ న్యూస్ ప్రతినిధి

నారాయణపేట జిల్లా రాష్ట్ర బాలల హక్కుల పరిరక్షణ కమిషన్ చైర్. పర్సన్ గా దేవరకద్ర మాజీ ఎమ్మెల్యే కొత్తకోట సీత దయాకర్ రెడ్డి నియమితులయ్యారు ఈ మేరకు ఆ శాఖ కార్యాలయంలో ఆమె బాధ్యతలు స్వీకరించారు చిన్నచింతకుంట మండలం పర్కపూర్ గ్రామానికి చెందిన దివ0గత మాజీ ఎమ్మెల్యే కొత్తకోట దయాకర్ రెడ్డి సతీమణి మాజీ ఎమ్మెల్యే సీతా దయాకర్ రెడ్డి ఉస్మానియాలో మా సోషియాలజీ పూర్తి చేశారు 2009లో దేవరకద్ర ఎమ్మెల్యేగా గెలుపొందారు ఈ విషయం తెలిసి ఆమె అభిమానులు కార్యకర్తలు శుభాకాంక్షలు తెలియజేశారు.

# సీసీ కెమెరాలు ప్రారంభించిన ఎమ్మెల్యే

## ఒక్క సీసీ కెమెరా 100మంది పోలీసులతో సమానం



నివాస్ న్యూస్ ప్రతినిధి

నారాయణపేట జిల్లా తెలంగాణ రాష్ట్ర డిజిపి జితేందర్ తో కలిసి సీసీ కెమెరాలు ప్రారంభించిన ఎమ్మెల్యే డాక్టర్ వాకిటి శ్రీహరి అమరచింత ఒక్క సీసీ కెమెరా 100 మంది పోలీసులతో సమానమని నేరాల నియంత్రణకు సీసీ కెమెరాలో ఎంతో ఉపయోగపడతాయని మక్తల్ ఎమ్మెల్యే డాక్టర్ వాకిటి శ్రీహరి అన్నారు. శుక్రవారం అమరచింత మండలంలోని మస్తీపురం గ్రామంలో నూతనంగా ఏర్పాటు చేసిన సీసీ కెమెరాలను రాష్ట్ర పోలీస్ హౌసింగ్ కార్పొరేషన్ చైర్మన్ గురునాథ్ రెడ్డి తెలంగాణ రాష్ట్ర డిజిపి జితేందర్ ఐ జి రమేష్ రెడ్డి ఐ జీ చావుహాన్ ఎస్పీ రావుల గిరిధర్ తో పాటు కలిసి ప్రారంభించారు. అలాగే ప్రియదర్శిని జూరాల ప్రాజెక్టు వద్ద పోలీస్ ఆవుట్ పోస్ట్ కార్యాలయం భవనం నిర్మాణంకు భూమి పూజలు చేసి పనులను లంచానంగా ప్రారంభించారు. ఎస్ జి రమేష్ రెడ్డి మస్తీపురం గ్రామ నివాసి కావడంతోనే అభివృద్ధి కార్యక్రమాలు జరుగుతున్నాయని రమేష్ రెడ్డి తో పాటు శ్రీ దేశాయి ప్రకాష్ రెడ్డి గారు ఉండడం, ఈ ప్రాంతం వారు కావడం నియోజకవర్గంకే గర్వకారణం అన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర గీత కార్మిక విభాగం చైర్మన్ కేశం నాగరాజు గౌడ్, అయూబ్ ఖాన్, అరుణ్ కుమార్, మహేందర్ రెడ్డి, రాజమతుల్ల, తులసి రాజ్ యాదవ్, నల్గొండ శ్రీనివాస్ తో పాటు కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# కొమ్మాల లక్ష్మీనరసింహస్వామి టెంపుల్ ఈవో గారికి సన్మానం



నివాస్ న్యూస్ ప్రతినిధి వరంగల్ జిల్లా గీసుకొండ మండలం

కొమ్మాల లక్ష్మీనరసింహస్వామి జాతర ప్రశాంతంగా విజయవంతం అయింది 50 లక్షల జాతర ఆదాయం వచ్చింది గతం కంటే ఎక్కువ ఆదాయం రావడం జాతర టెంపుల్ లో పలు మంచి మార్పులు చేసిన ఈవో నాగేశ్వరరావు గారికి ప్రధాన పూజారి రామాచారి గారికి వంశపారపర్యం ధర్మకర్త శ్రీనివాసచార్యులు పూజారులు పని విష్ణు గారికి స్థానిక జిల్లా కాంగ్రెస్ నాయకుడు సాయిలి. ప్రభాకర్ మాజీ చైర్మన్ వీరాటి. రవీందర్ రెడ్డి స్థానికులు చిన్న సన్మానం చేయడం జరిగింది భక్తిశ్రద్ధలతో లక్షలాదిమంది భక్తులతో 20 రోజులుగా బ్రహ్మాండంగా ప్రశాంతంగా జరిగింది ఈ యొక్క జాతర విజయవంతం చేసిన పోలీసు అధికారులకు ఎలక్ట్రిసిటీ అధికారులకు పంచాయతీరాజ్ అధికారులకు ఆర్డబ్ల్యూఎస్ అధికారులకు హెల్త్ డిపార్ట్మెంట్ వారికి ఎండోమెంట్ అధికారులకు విజయవంతం చేసిన అధికారులందరికీ ప్రజలకు పేరుపేరునా ప్రత్యేక ధన్యవాదములు తెలిపిన స్థానిక జిల్లా కాంగ్రెస్ నాయకుడు సాయిలి. ప్రభాకర్ తెలిపారు

# దేశం గర్వించే స్థాయికి విద్యార్థులు ఎదగాలి : ఎమ్మెల్యే వాకిటి శ్రీహరి



నివాస్ న్యూస్ ప్రతినిధి నారాయణపేట జిల్లా ఆత్మకూర్ మండల కేంద్రంలోనీ విశ్వ భారతీ హై స్కూల్ 30సంవత్సరాల వార్షకోత్సవం లో ముఖ్య అతిథిగా హాజరైన మక్తల్ నియోజకవర్గ శాసనసభ్యులు వాకిటి శ్రీహరి , కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర గీతా సంఘం కార్మిక విభాగం అధ్యక్షులు కేశం నాగరాజ్ గౌడ్. అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ విశ్వ భారతి స్కూల్లో చదివే విద్యార్థినీ విద్యార్థులు మంచిగా చదువుకొని దేశం గర్వించే స్థాయికి ఎదగాలని అన్నారు, తరువాత విద్యార్థులకు ఎన్ సి సి సర్టిఫికెట్లను అందజేసారు ఇట్టి కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు రాహమతుల్ల, పరమేశ్వర్, తులసీ రాజ్ యాదవ్, నల్గొండ శ్రీనివాస్, గంగాధర్ గౌడ్ మరియు కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు అభిమానులు పాల్గోన్నారు

# బండ్లగూడ లో శ్రీరామనవమి లగ్నపత్రిక పంపిణీ




నివాస్ న్యూస్ / మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా కీసర మండల్

కీసర దమ్మాయిగూడ మున్సిపాలిటీ పరిధిలో బండ్లగూడలో నిర్వహించే సీతారాముల కళ్యాణ మహోత్సవానికి భక్తులు భారీగా తరలిరావాలని ఆలయ కమిటీ సభ్యులు కోరుతున్నారు. వివిధ కాలనీలలో తిరిగి సీతరాముల వారి కళ్యాణానికి రావాలని ఆహ్వానం పలికారు. ఆలయ కమిటీ సభ్యులు మాజీ సర్పంచ్ గండి యాదగిరి గౌడ్, మాజీ ఎంపిటిసి ఉట్కూర్ నరసింహ గౌడ్, ఠాకూర్ భవాని సింగ్, మాజీ వార్డ్ మెంబర్ పోలు సంతోష్ గౌడ్, ఠాకూర్ గోవింద్ సింగ్, నరేష్ బుచ్చిరెడ్డి, దిలీప్, శంకర్ ప్రసాద్ తివారి, భూపతి రెడ్డి, నలివేలు లక్ష్మీనారాయణ, మహేందర్ రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

# మొక్కలు నాటండి పర్యావరణాన్ని పరిరక్షించండి : ప్రకృతి ప్రేమికుడు కే.ఎన్ రాజశేఖర్

## ఏదైనా శుభకార్యం రోజు ఓ మొక్కను నాటండి సూచించిన మొక్కలు రాజశేఖర్




నివాస్ న్యూస్ కొత్తగూడెం

ప్రాణవాయువు ఆక్సిజన్ ఎంత అవసరమో కరోనా నేర్పింది... ఈ నేపథ్యంలో జీవ వైవిధ్యం, వాతావరణం సమతుల్యం ప్రకృతి పరిరక్షణ ఎంత అవసరమో నిత్యం మొక్కలు నాటుతున్న కె.యన్.రాజశేఖర్ నేర్పుతారు. ప్రస్తుతం సమాజంలోచిన్నారుల నుంచి పెద్దవాళ్ళవరకు అందరినీ మొక్కలునాటాలని ప్రోత్సహిస్తూ... అందరికి హరిత దీక్షా ఇస్తున్నారు.అనేక ప్రకృతి ప్రేమికుడుగా రాష్ట్ర జాతీయ స్థాయిలో అవార్డు అందుకున్న ఆయన దేశప్రధాని మోదీచే మన్కీబాత్ కార్యక్రమంలో ప్రశంసించబడిన విషయం అందరికీ తెలిసిందే. నేడు మొక్కలు రాజశేఖర్ కల్పన వివాహ వార్షికోత్సవ సందర్భంగా ప్రకృతి పర్యావరణంలో భాగంగా మొక్కలు నాటారు. ఈ సందర్భంగా జిల్లాలోని పలువురు ప్రముఖులు ఎంవిఐ వెంకట పుల్లయ్య,లయన్ దస్తగిరి,సామాజిక వేత్త లగడపాటి రమేష్ చంద్, సింగరేణి సీనియర్ లీడర్ గౌస్ భాయ్, సోషల్ మీడియా యుటిఎఫ్ కో కన్వీనర్ బాలు నాయక్, జిల్లాలోని ప్రముఖులు తదితరులు పెళ్లిరోజు శుభాకాంక్షలు తెలిపారు.

# మంత్రి తుమ్మలకు ఆయిల్ ఫెడ్ కు కృతజ్ఞతలు తెలిపిన ఏపీ రైతు నేతలు

అశ్వారావుపేట :నివాస్ న్యూస్ ప్రతినిధి ఆంధ్రప్రదేశ్ ఫాం ఆయిల్ ఓఈఆర్ (నూనె శాతం) 19.36 గా నిర్ధారణ అయింది.వాస్తవానికి తెలంగాణ లో కంటే మూడు దశాబ్దాల నాడే ఆంధ్రప్రదేశ్ వ్యాప్తంగా ఫాం ఆయిల్ సాగు విస్తరించి ఉన్నప్పటికీ అక్కడ పరిశ్రమలు పురాతనమైనవి కావడంతో నూనె శాతం తక్కువుగా వస్తుందని తెలంగాణ ఆయిల్ ఫెడ్ ఓఈఆర్ ప్రామాణికంగా గెలలు ధర చెల్లించాలని ఏపీ స్టేట్ ఆయిల్ ఫాం ఫార్మర్స్ వెల్ఫేర్ అసోసియేషన్ అక్కడి ప్రభుత్వాన్ని డిమాండ్ తెలంగాణ ఫార్ములా ప్రకారం నాటి ప్రభుత్వం చెల్లించింది. ప్రస్తుత ప్రభుత్వం ఏపీ ఫాం ఆయిల్ దిగుబడి శాతం నిర్ధారణ కు నిర్ణయించడంతో బుధవారం,గురువారం రెండు రోజులు పాటు అశ్వారావుపేట ఆయిల్ఫెడ్ పరిశ్రమలో ఆంధ్రప్రదేశ్ ఆయిల్ఫెడ్ రైతులు పండించిన 862 టన్నుల గెలలు ను క్రస్సింగ్ చేసారు.దీంతో 19.36 శాతం నూనె దిగుబడి వచ్చినట్లు స్థానిక పరిశ్రమ మేనేజర్ ఎం.నాగబాబు శుక్రవారం తెలిపారు. ఏపీ ఆయిల్ ఫాం గెలలు ను తెలంగాణ పరిశ్రమలో క్రస్సింగ్ చేసే అవకాశం కల్పించిన తెలంగాణ వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు కు,టీజీ ఆయిల్ ఫెడ్ యాజమాన్యానికి ఏపీ ఆయిల్ ఫాం ఫార్మర్స్ వెల్ఫేర్ అసోసియేషన్ నాయకులు బొబ్బా రాఘవరావు కృతజ్ఞతలు తెలిపారు.

# బీసీ కులగణన తో మనకు మంచి రోజులు -నీలం మధు ముదిరాజ్





పటాన్ చేరు: ఏప్రిల్ 4 (నివాస్ న్యూస్ ప్రతినిధి)

మనమంతా కలిసికట్టుగా ఐక్యమత్యంతో ముందుకు సాగితేనే గుర్తింపు సాధ్యమని మెదక్ పార్లమెంట్ కాంగ్రెస్ పార్టీ కంటెస్టెడ్ క్యాండిడేట్ నీలం మధు ముదిరాజ్ అన్నారు. శుక్రవారం రాజన్న సిరిసిల్ల జిల్లా ముస్తాబాద్ మండల కేంద్రంలోని మాతృశ్రీ గార్డెన్స్ లో ముదిరాజ్ సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ముదిరాజ్ ఆత్మీయ సమ్మేళన సభకు ఆయన ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా పట్టణంలోని మహనీయుల విగ్రహాలకు పూలమాలలు వేస్తూ ర్యాలీ నిర్వహించారు. అనంతరం ఏర్పాటు చేసిన సమావేశంలో నీలం మధు మాట్లాడుతూ ప్రతి ఒక్కరు రాజకీయ చైతన్యం అలవర్చుకోవాలన్నారు. రాజకీయ చైతన్యంతోనే జాతి మనుగడ సాధ్యమని వివరించారు. రేవంత్ రెడ్డి నాయకత్వంలోని తెలంగాణ ప్రభుత్వం ముదిరాజ్ ల సంక్షేమానికి కట్టుబడి ఉందన్నారు. రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన బీసీ కుల గణనతో ముదిరాజులకు మంచి రోజులు రానున్నాయని జోస్యం చెప్పారు. స్థానిక సంస్థల ఎన్నికల్లో రాజకీయ ప్రాతినిధ్యం పెరుగుతుందని స్పష్టం చేశారు. ముదిరాజుల సుదీర్ఘ డిమాండ్ అయిన బీసీ డీ నుంచి బీసీ ఏ లోకి మార్చే విషయంతో పాటు మత్స్యకార సంఘాలకు వడ్డీ లేని ఋణాలు, చేపల మార్కెటింగ్ వ్యవస్థను బలోపేతం చేయడంతో పాటు మరికొన్ని అంశాలను ఇప్పటికే ముఖ్యమంత్రి దృష్టికి తీసుకొని వెళ్లి వినతి పత్రం ఇవ్వడం జరిగిందన్నారు. దశలవారీగా మన హక్కులను సాధించుకుందామని అన్నారు. సబ్బండ వర్గాలు, ముదిరాజ్ జాతి అభివృద్ధికి శక్తివంచనా లేకుండా కృషి చేస్తానని హామీ ఇచ్చారు. క్షేత్రస్థాయిలో సమస్యలు ఉంటే తన దృష్టికి తీసుకొని వస్తే పెద్దలందరం కలిసి ముఖ్యమంత్రి దృష్టికి తీసుకెళ్లి ఆ సమస్యల పరిష్కార సాధనకు కృషి చేద్దామన్నారు. తనమీద ప్రేమతో నన్ను ఈ బృహత్తర ఆత్మీయ సమ్మేళనానికి ఆహ్వానించిన నిర్వాహకులకు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో సభాధ్యక్షులు మండల ముదిరాజ్ సంఘం అధ్యక్షులు పిట్ల రాంగోపాల్, రాష్ట్ర ముదిరాజ్ సంక్షేమ సంఘం అధ్యక్షులు జగన్మోహన్, మాజీ రాష్ట్ర ఫిషరీస్ చైర్మన్ పిట్టల రవీందర్, డీఎల్ పాండు, చేన్నవేని రాములు, సిరిసిల్ల జిల్లా ముదిరాజ్ సంఘం అధ్యక్షులు చొక్కాల రాములు, చొప్పరి రామచంద్రం, రెడ్డబోయిన గోపి, హనుమండ్లు, వెంకటస్వామి, ముత్యాల శ్రీనివాస్, దేవరాజు, పెద్ద సంఖ్యలో ముదిరాజ్ సోదర సోదరీమణులు తదితరులు పాల్గొన్నారు.

# 41 లక్షల రూపాయల విలువైన సీఎంఆర్ఎఫ్ చెక్కుల పంపిణీ

## -నిరుపేదలకు వరం సీఎంఆర్ఎఫ్

## -ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి




పటాన్ చేరు: ఏప్రిల్ 4 (నివాస్ న్యూస్ ప్రతినిధి)

నిరుపేదలకు కార్పోరేట్ వైద్యం అందించడంలో ముఖ్యమంత్రి సహాయనిధి అండగా నిలుస్తోందని పటాన్చెరు శాసన సభ్యులు గూడెం మహిపాల్ రెడ్డి అన్నారు. శుక్రవారం పటాన్చెరు డివిజన్ పరిధిలోని క్యాంపు కార్యాలయంలో ఏర్పాటు చేసిన సమావేశంలో నియోజకవర్గ పరిధిలోని వివిధ గ్రామాలు, పట్టణాలకు చెందిన 91 మంది లబ్ధిదారులకు మంజూరైన 41 లక్షల 21 వేల రూపాయల విలువైన చెక్కులను ఎమ్మెల్యే జిఎంఆర్ పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ కార్పొరేట్ ఆసుపత్రుల్లో చికిత్స పొందిన అనంతరం ముఖ్యమంత్రి సహాయనిధి ద్వారా నిరుపేదలకు అండగా నిలుస్తున్నామని తెలిపారు. అర్హులైన ప్రతి ఒక్కరికి ప్రభుత్వ సంక్షేమ పథకాలు అందిస్తూ వారి ఆర్థిక అభ్యున్నతికి అండగా ఉంటున్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీ యాదగిరి యాదవ్, సీనియర్ నాయకులు నర్సింలు, సంజీవ్ రెడ్డి, జగన్, అరీఫ్, పాల్గొన్నారు.

# రాజీవ్ యువ వికాసం పథకాన్ని ఎక్కువ మంది నిరుద్యోగులు ఉపయోగించుకోవాలి. జిల్లా అదనపు కలెక్టరు.

నివాస్ న్యూస్ / మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా



మేడ్చల్ జిల్లా : ఎస్సీ, ఎస్టీ, బిసి, మైనార్టీ నిరుద్యోగ యువతకు స్వయం ఉపాధి అవకాశాల ద్వారా ఆర్థికంగా అభివృద్ధి చేందాలనే లక్ష్యంతో రాష్ట్రప్రభుత్వం ప్రతిష్టాత్మకమైన రాజీవ్ యువ వికాసం పథకం ప్రకటించడమైనదని, సెలవు దినాలలో కూడా ప్రజాపాలన కేంద్రాలు పనిచేస్తాయని, ఆఫ్ లైన్ ద్వారా కూడా ధరఖాస్తు చేసుకోవచ్చని మేడ్చెల్ మల్కాజిగిరి జిల్లా అదనపు కలెక్టరు రాధికగుప్తా తెలిపారు. శుక్రవారం మున్సిపల్ కమీషనర్లతో జరిగిన టెలికాన్ఫరెన్సులో అదనపు కలెక్టరు రాజీవ్ యువ వికాసం పథకాన్ని ఎక్కువ మంది నిరుద్యోగులు ఉపయోగించుకోవాలనే సదుద్దేశంతో ప్రభుత్వం ఈ నెల 14 వరకు ధరఖాస్తు చేసుకునే అవకాశాన్ని కల్పించిందన్నారు. ప్రజాపాలన కేంద్రాల వద్ద అన్ లైన్ లోనే కాకుండా ఆఫ్ లైన్ లో కూడా ధరఖాస్తు చేసుకోవచ్చని తెలిపారు. సెలవు దినాలలో కూడా ఈ కేంద్రాలు పని చేస్తాయని ఇట్టి విషయాన్ని ప్రజలు గమనించి ఎక్కువ సంఖ్యలో దరఖాస్తు చేసుకోవాలని అదనపు కలెక్టరు సూచించారు. ఆఫ్ లైన్ లో స్వీకరించిన ధరఖాస్తులను ఆన్ లైన్ లో అప్ లోడ్ చేసి జాగ్రత్తగా భద్రపరచాలని సంబంధిత అధికారులను అదనపు కలెక్టరు ఆదేశించారు. కొన్ని మున్సిపాలిటీలలో మైనారిటీ ధరఖాస్తులు ఏమి రానందున, మైనారిటీ వర్గాలలో ఎక్కువ మందికి ఈ పథకం ద్వారా లబ్దిచేకూరాలని మైనార్టీ వర్గ ప్రజలకు అవగాహన కల్పించేందుకు గాను మతపెద్దలతో మసీదులలో, చర్చిలలోను ఈ పథకం గురించి ప్రచారం చేయాలని సూచించారు. మున్సిపల్, ఎంపిడిఓ కార్యాలయ స్థాయిలలో ప్రచారం చేసి అధిక సంఖ్యలో ధరఖాస్తులు చేసుకునేల చర్యలు తీసుకోవాలని అదనపు కలెక్టరు సూచించారు. 25 శాతం సింగిల్ ఉమెన్, వితంతు లకు, 5 శాతం దివ్యాంగులకు కూడాఈ పథకంలో కల్పించవలసి ఉన్నందున వారు కూడా ధరఖాస్తు చేసుకునేలా సంబంధిత అధికారులు చర్య తీసుకోవాలని అదనపు కలెక్టరు ఆదేశించారు.

# రాజీవ్ యువ వికాస్ పథకం నిరుద్యోగులు సద్వినియోగం చేసుకోవాలి

నివాస్ న్యూస్ ప్రతినిధి వాకిటి మధు. నారాయణపేట జిల్లా కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో యువజన కాంగ్రెస్ ఎక్సక్యూటివ్ మీటింగ్ ఈస్యూటివ్ మీటింగ్ నిర్వహించడం జరిగింది ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా యూత్ కాంగ్రెస్ నారాయణపేట జిల్లా ఇన్చార్జులు సంధ్య రాష్ట్ర యువజన కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి)మరియు కృష్ణ వర్ధన్ రెడ్డి రాష్ట్ర యువజన కాంగ్రెస్ కార్యదర్శి) జిల్లా అధ్యక్షులు కోట్ల మధుసూదన్ రెడ్డి మరియు మక్తల్ నియోజకవర్గం యువజన కాంగ్రెస్ అధ్యక్షులు వేణు గౌడ్ హాజరయ్యారు ఈ సందర్భంగా జిల్లా ఇన్చార్జిలు మాట్లాడుతూ యూత్ కాంగ్రెస్ ప్రజలకు మరియు ప్రభుత్వానికి మధ్యవారధిగా పనిచేయాలని మరియు ఇటీవల రాష్ట్ర ప్రభుత్వం విడుదల చేసిన రాజీవ్ యువ వికాస్ పథకం కింద అర్హులైన నిరుద్యోగులు అందరూ ఈ అవకాశం సద్వినియోగం చేసుకోవాలని తెలియజేశారు అలాగే మాట్లాడుతూ ప్రభుత్వం యొక్క సంక్షేమ పథకాలను ప్రజలకు చేరవేసే బాధ్యత మరియు ప్రతిపక్షాల అర్థరహిత ఆరోపణలను తిప్పికొట్టే బాధ్యత యువజన కాంగ్రెస్ కార్యకర్తలపై ఉంది అని తెలియజేశారు ఇటి కార్యక్రమంలో నారాయణపేట జిల్లా యువజన కాంగ్రెస్ ఉపాధ్యక్షులు విజయ్ నాయక్,ప్రధాన




కార్యదర్శి లక్ష్మీకాంత్ రెడ్డి మక్తల్ నియోజకవర్గ యువజన కాంగ్రెస్ ఉపాధ్యక్షులు రవీందర్ బాబు మాగనూర్ మండల యువజన కాంగ్రెస్ అధ్యక్షులు దండు ఆనంద్ కృష్ణ మండల యువజన కాంగ్రెస్ అధ్యక్షులు షేక్ సర్ఫరాజ్ మక్తల్ మండల యువజన కాంగ్రెస్ అధ్యక్షులు వాకిటి భాస్కర్ ఉట్కూరు మండల యువజన కాంగ్రెస్ మహేష్ రెడ్డి నర్వ మండల అశోక్ గౌడ్ ఆత్మకూరు మండల అధ్యక్షులు వంశి అమరచింత అధ్యక్షులు శరత్ నారాయణపేట అసెంబ్లీ అధ్యక్షుడు హరీశ్వర్ రెడ్డి, టౌన్ అధ్యక్షులు యూసుఫ్ ఆంజనేయులు శ్రీనివాస్ రాజుగారు, తారక్ , విక్రమ్ ఈ కార్యక్రమంలో పాల్గొన్నారులి

## ప్రభుత్వ భూమిని కబ్జా చేస్తే చర్యలు తప్పవని తహసిల్దార్ హెచ్చరిక




నివాస్ న్యూస్ / మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా ఘట్కేసర్ మండల్

మేడ్చల్ జిల్లా : నారపల్లి రెవెన్యూ పరిధిలోని సర్వేనెంబర్ 56 ప్రభుత్వ భూమిలో గత 15 రోజుల క్రితం సూచిక బోర్డును వేసిన రెవెన్యూ అధికారులు. అదే భూమిలో ఏర్పాటు చేసిన బోర్డులను భూ కబ్జాదారులు రాత్రికి రాత్రే తొలగించరు. పరిణామం పట్ల ఆమె ఆగ్రహం వ్యక్తం చేశారు. ప్రభుత్వ భూమిని కబ్జా చేస్తే చర్యలు తప్పవని తహసిల్దార్ డిఎస్ రజిని హెచ్చరించారు. మళ్ళీ ఈ రోజు బోర్డు ఏర్పాటు చేశారు రెవిన్యూ ఇన్స్పెక్టర్ సాయిరాం. జూనియర్ అసిస్టెంట్ శ్రీనివాస్ రెడ్డి. సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.


## శ్రీ సీతారామ కళ్యాణం పెళ్లి రాట మహోత్సవములు



గాజువాక, నివాస్ న్యూస్ ఏప్రిల్ 4

మహావిశాఖ నగరపాలక సంస్థ (జీవీఎంసీ) 87వ పరిధి కణితి కాలింగ వీధిలో శ్రీ గణపతి సాయినాథ్ సహిత అభయ కోదండ రామాలయంలో శ్రీరామనవమి సందర్భంగా శ్రీరాముల వారి పెళ్లిరాట ఘనంగా సన్నాయి మేళాలతో అంగరంగ వైభవంగా నిర్వహించారు ఆలయ కమిటీ సభ్యులు పాల్గొన్నారు కమిటీ సభ్యులు మాట్లాడుతూ ఆదివారం జరగబోయే శ్రీరామనవమి సందర్భంగా తెల్లవారి నుంచి అభిషేకాలు పూజలు జరుగును అనంతరం శ్రీ సీతారాముల వారి లోక కళ్యాణ మహోత్సవం జరుగునని అనంతరం భారీ అన్న సమారాధన కార్యక్రమం నిర్వహించడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యులు ప్రగడ వేణుబాబు, ప్రగడ శ్రీనివాస్,ప్రగడ శంకర్రావు, బొడ్డ గోవిందా, దుగ్గపు దానప్పలు, కె.వి నారాయణ, బొడ్డ సన్యాసిరావు, ముద్దపు దామోదార్, బడగల రాము, బొడ్డ వెంకట సూరి, దాకా సత్తిబాబు, బొడ్డ సూరి, ప్రగడ అప్పలనాయుడు, ప్రగడ గోవిందరాజులు, ప్రగడ సన్యాసిరావు, పూడి శ్రీను, రమేష్, అధిక సంఖ్యలో మహిళలు భక్తులు పాల్గొన్నారు.

## తిరుమల శ్రీవారి దర్శనానికి తెలంగాణ ప్రజాప్రతినిధులు ఇచ్చే ఉత్తరాలకు సంబంధించి కంప్యూటర్ అప్లికేషన్ రూపకల్పన



VEMULA SRINIVASULU,
LLM., MBA.,
O.S.D. TO CHIEF MINISTER
GOVERNMENT OF TELANGANA

Room No.03, 6th Floor,
Dr. B.R. Ambedkar
Telangana Secretariat,
Hyderabad. 500022
Ph. No: 040-24422888, 23454646
Email:
Peshi-osd-cmo@telangana.gov.in

CHIEF MINISTER'S OFFICE

తేదీ: 04.04.2025

సం.01/OSD/2025

శ్రీ వేంకటేశ్వర స్వామి వారి దర్శనానికి తిరుమల తిరుపతి దేవస్థానానికి తెలంగాణ ప్రజాప్రతినిధులు ఇచ్చే ఉత్తరాలకు సంబంధించి ఒక పద్ధతి ఉండేలాగా కంప్యూటర్ అప్లికేషన్ రూపొందించి ఆ పోర్టల్ ను తెలంగాణ ప్రజాప్రతినిధులకు అందుబాటులోకి తీసుకురావడం జరిగింది.

ఇక ముందు మీరిచ్చే లేఖలన్ని ఈ పోర్టల్ ద్వారానే ఇవ్వగలరు. ఈ పోర్టల్ లో ఉన్న వివరాల ప్రకారమే భక్తులకు విఐపి బ్రేక్ దర్శనం మరియు 300 రూపాయల ప్రత్యేక దర్శనాలు తిరుమలలో ఇవ్వబడుతాయని గ్రహించగలరు.

ఈ పోర్టల్ లో లేని లేఖలను తిరుమల తిరుపతి దేవస్థానం వారు అంగీకరించరని తెలియజేయడమైనది.

కావున దయచేసి తిరుమలకు మీరిచ్చే సిఫారసు లేఖలన్నీ ఈ కంప్యూటర్ పోర్టల్ ద్వారానే తయారుచేసి, సంతకం చేసిన తర్వాత స్కాన్ చేసిన లేఖను అప్లోడ్ చేసి, అసలు లేఖను భక్తులకు ఇవ్వగలరు. పోర్టల్ కు సంబంధించిన పూర్తి వివరాలను యూజర్ గైడ్ రూపంలో దీనికి జత చేయడం జరిగినది.

మీ భవదీయ

(వేముల శ్రీనివాసులు)

గౌరవనీయ తెలంగాణ రాష్ట్ర మంత్రులు, ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు, ఎంపీలకు

హైదరాబాద్ నివాస్ న్యూస్ ఏప్రిల్ 4

అందుకు సంబంధించి తెలంగాణ ప్రజాప్రతినిధులకు అందుబాటులోకి వచ్చిన పోర్టల్

## లంచం తీసుకుంటూ ఏసీబీకి చిక్కిన ఇరిగేషన్ ఏఈఈ



సంగారెడ్డి జిల్లా నివాస్ న్యూస్ ఏప్రిల్ 4

సంగారెడ్డి జిల్లా పటాన్‌చెరులో ఒక వ్యక్తి భూమి క్యారెట్ ఎఫ్ టి యల్ పరిధిలోకి రాకుండా సర్టిఫికెట్ ఇచ్చేందుకు రూ.7 లక్షలు లంచం డిమాండ్ చేసిన ఇరిగేషన్ ఏఈఈ టీ.రవి కుమార్ రూ.1లక్ష అడ్వాన్స్ తీసుకుంటుండగా రైడ్ చేసి రెడ్ హ్యాండెడ్ గా పట్టుకున్న ఏసీబీ అధికారులు.


## పది రోజుల క్రితమే నిశ్చితార్థంఅంతలోనే విషాదం



హైదరాబాద్ నివాస్ న్యూస్ ఏప్రిల్ 04

గుజరాత్‌లోని జామ్ నగర్‌లో గురువారం అర్ధరాత్రి ఐఏఎఫ్ జాగ్వార్ ఫైటర్ జెట్ కూలిన ఘట నలో దిగ్భ్రాంతికరమైన విషయాలు వెలుగులోకి వచ్చాయి. ఈ ఘటనలో ఒక పైలట్ ప్రాణాలు కోల్పో గా.. మరొక పైలట్ గాయా లతో బయటపడ్డాడు. అయితే ఈ దుర్ఘటనలో సిద్ధార్థ్ యాదవ్(28) అనే పైలట్ ప్రాణాలు వదిలాడు. 2016లో నేషనల్ డిఫెన్స్ అకాడెమీ పరీక్ష (ఎన్ డి ఏ )లో ఉత్తీర్ణత సాధించి భారత వైమానిక దళంలో చేరాడు. గత నెల మార్చి 23న నిశ్చితార్థం జరిగింది. నవంబర్ 2న వివాహం జరిపించాలని ఇరు కుటుంబాల పెద్దలు నిర్ణయించారు. ఇందుకోసం సిద్ధార్థ యాద వ్ సిద్ధపడుతు న్నాడు. కానీ ఇంతలోనే విషాదం చోటుచేసుకుంది. శిక్షణలో ఉండగా ఐఏఎఫ్ జాగ్వార్ ఫైటర్ జెట్‌లో సాంకేతిక లోపం తలెత్తింది. అయితే జామ్‌నగర్ జిల్లాలోని సువార్ద గ్రామంలోకి వచ్చేటప్పటికీ ప్రమాదం పొంచి ఉందని గుర్తించాడు. ఇళ్ల మధ్య కూలిపోతే.. పెద్ద ఎత్తున నష్టం జరుగుతుం దని భావించాడు. ప్రమాదం నుంచి ప్రజలను కాపాడా లని నిర్ణయం తీసుకున్నా డు.. తనతో పాటు ఉన్న కో–పైలట్‌ను కిందకు దించేసి.. జనసాంద్రత లేని ప్రాంతానికి జెట్‌ను నడిపించాడు. సురక్షితంగా ల్యాండ్ చేసేందుకు అసాధారణ ధైర్యాన్ని ప్రదర్శించాడు.. కానీ ప్రయోజనం లేకుండా పోయింది. ఒక్కసారిగా బ్లాస్ట్ అయిపోయింది. దీంతో సిద్ధార్ధ యాదవ్ అమరదుయ్యాడు. కానీ గ్రామస్తుల ప్రాణాలను కాపాడి.. ఒక సాహస వీరుడయ్యాడు. గురువారం రాత్రి గుజరాత్‌లోని జామ్‌నగర్ సమీపంలోని వైమానిక దళం స్టేషన్ నుంచి జెట్ టేకాఫ్ అయిన కొద్దిసేపటికే సాంకేతిక లోపం తలెత్తింది. కొన్ని నిమిషాల్లోనే కూలి పోవడంతో రేవారీ నివాసి అయిన ఫ్లైట్ లెఫ్టినెంట్ సిద్ధార్థ్ యాదవ్ మరణించాడు. సిద్ధార్ధ ఇటీవలే సెలవుల తర్వాత విధులకు రావడం బాధాకరం.

## వైకాపా మాజీ ఎమ్మెల్యే కేతిరెడ్డి గెస్ట్‌హౌస్ స్థలం ప్రభుత్వానిదే తేల్చిన అధికారులు



ఆంధ్ర ప్రదేశ్ నివాస్ న్యూస్ ఏప్రిల్ 4

ధర్మవరం వైకాపా నేత, ధర్మవరం మాజీ ఎమ్మెల్యే కేతిరెడ్డి గెస్ట్‌హౌస్ స్థలం రాష్ట్ర ప్రభుత్వ భూమిగా అధికారులు గుర్తించారు. గుర్రాల కొండపై కేతిరెడ్డి గెస్ట్‌హౌస్ నిర్మించుకున్నారు. గెస్ట్‌హౌస్ నిర్మించిన స్థలం ప్రభుత్వ భూమి కాదని గతంలో కేతిరెడ్డి వెంకట్రామిరెడ్డి సవాల్ చేశారు. రెండున్నర ఎకరాల అసైన్డ్ భూమిని కుటుంబసభ్యుల పేరుతో రిజిస్టర్ చేసినట్లు తాజాగా అధికారులు గుర్తించారు. భూమిని స్వాధీనం చేసుకోవడానికి వీఆర్‌వోలు వెళ్లగా. కొండపైకి వెళ్లే మార్గంలో గేటు వేసి ఉండడంతో వీఆర్‌వోలు వెనుదిరిగారు.

## విద్యుదాఘాతంతో లైన్‌మెన్, ఎనర్జీ అసిస్టెంట్ మృతి

నివాస్ న్యూస్ ప్రతినిధి

కొల్లూరు (బాపట్ల జిల్లా) : విద్యుదాఘాతంతో లైన్‌మెన్, ఎనర్జీ అసిస్టెంట్ మృత్యువాతపడిన ఘటన బాపట్ల జిల్లా కొల్లూరు మండల పరిధిలోని ఈపూరు గ్రామంలో శుక్రవారం జరిగింది. శుక్రవారం అర్ధరాత్రి బలమైన ఈదురుగాలుల కారణంగా ఈపూరు, చిలుమూరు గ్రామాల మధ్య ఉన్న శ్రీరామ రూరల్ కళాశాల వెనుక భాగంలో చెట్లు విరిగిపడి విద్యుత్ వైర్లు తెగిపోయాయి. ఈపూరు, చిలుమూరు గ్రామాలతో పాటు నదీగర్భంలో ఉన్న లంక గ్రామాలకు కూడా సరఫరా నిలిచిపోయింది. దీంతో ఆరుగురు విద్యుత్ సిబ్బంది శనివారం ఉదయం మరమ్మతులు చేపట్టేందుకు వెళ్లారు. తెగిపోయిన వైర్లను బిగించి కిందకు దిగుతుండగా.. విద్యుత్ సరఫరా కావడంతో దోనేపూడి లైన్‌మెన్ పాతర్లంక లీలా దుర్గా శంకర్ (40), ఈపూరు గ్రామ ఎనర్జీ అసిస్టెంట్ ఆకుల మహేష్ (35) మృతిచెందారు. వారి మృతదేహాలను పోస్టుమార్టం నిమిత్తం తెనాలి వైద్యశాలకు తరలించారు. ఈ ఘటనపై విద్యుత్ శాఖ మంత్రి గొట్టిపాటి రవికుమార్ దిగ్భ్రాంతిని వ్యక్తం చేశారు. ఘటనకు కారణాలపై సమగ్ర విచారణ చేపట్టాలని అధికారులను ఆదేశించారు.

## అకాల వర్షాల వల్ల నష్టపోయిన రైతులకు అండగా ఉంటామని హామీ ఇచ్చిన మంత్రి సీతక్క

నష్టపోయిన ప్రతి రైతుకు నష్ట పరిహారం అందిస్తాం

వర్షాల వల్ల తడిసిన ప్రతి గింజను ప్రభుత్వమే కొనుగోలు చేస్తుంది.

వర్షం వలన నష్టపోయిన పంటను అంచనా వేసి నివేదిక అందించాలని అధికారులను ఆదేశించారు

వెంటనే వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వర్ రావుకి

ఫోన్ చేసి జరిగిన నష్టం గురించి వివరించి తక్షణ నష్ట పరిహారం కావాలని కోరారు.

రైతులు ఆందోళన చెందాల్సిన అవసరం లేదు, జరిగిన పంట

నష్టానికి నష్ట పరిహారం అందిస్తాం, తడిసిన ధాన్యాన్ని కొనుగోలు చేస్తాం





ములుగు నివాస్ న్యూస్ ఏప్రిల్ 4

శుక్రవారం అనగా ఈరోజున గోవిందరావుపేట మండలంలోని అమృతండా, లక్ష్మీపూర్, కర్లపల్లి మరియు చంద్రుతండా గ్రామాల్లో మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు పాలడుగు వెంకటకృష్ణ,ఆధ్వర్యంలో అకాల వడగండ్ల వర్షం వలన నష్టపోయిన పంటపొలాలను తెలంగాణ రాష్ట్ర పంచాయితీరాజ్, గ్రామీణాభివృద్ధి, గ్రామీణ నీటి సరఫరా, మహిళా మరియు శిశు సంక్షేమ శాఖా మాత్యులు శ్రీమతి గౌరవ దనసరి అనసూయ సీతక్క గారు పరిశీలించి అకస్మాత్తుగా కురిసిన వడగండ్ల వర్షానికి కోతకు వచ్చిన వరి ధాన్యం రాలిపోయి నీటి పాలు అయింది అని వెంటనే పంట నష్టాన్ని అంచనా వేసి నివేదిక ఇవ్వాలని అధికారులను కోరారు. అలాగే వెంటనే వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వర్ రావు గారికి ఫోన్ చేసి జరిగిన పంట నష్టాన్ని వివరించి నష్టపరిహారం ఇవ్వాలని కోరగా తక్షణమే నాగేశ్వర్ రావు గారు కూడా నష్ట పరిహారం ఇస్తామని హామీ ఇచ్చారు. ఈ సందర్భముగా సీతక్క గారు మాట్లాడుతూ నిన్న కురిసిన అకాల వర్షం వలన గోవిందరావుపేట మండలంలోని అమృతండ, లక్ష్మీపూర్, కర్లపల్లి, చంద్రుతండా గ్రామల్లోని కోతకు వచ్చిన వరి పంట వడగండ్ల వానకు ధాన్యం రాలిపోయి నీటి పాలు అయింది అని, నీటిపాలు అయిన పంట పొలాలను పరిశీలించి వెంటనే వ్యవసాయ అధికారులకు పంట నష్టం అంచనా వేసి నివేదిక అందించాలని ఆదేశాలు జారీ చేశారు. అలాగే వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు గారికి ఫోన్ చేసి జరిగిన పంట నష్టం గురించి వివరించి తక్షణ నష్టపరిహారం అందించాలని కోరారు. అలాగే రైతులందరికీ కాంగ్రెస్ పార్టీ అండగా ఉంటుంది అని, నష్టపోయిన ప్రతి రైతుకు నష్ట పరిహారం అందిస్తామని, తడిసిన ప్రతి ధాన్యపు గింజను కొనుగోలు చేస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో ములుగు జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ బానోత్ రవిచందర్, టీపీసీసీ సభ్యులు మరియు మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ మల్లాది రాంరెడ్డి, కిసాన్ కాంగ్రెస్ జిల్లా అధ్యక్షులు గొల్లపల్లి రాజేందర్ గౌడ్, కార్మిక శాఖ జిల్లా అధ్యక్షులు కొంపెల్లి శ్రీనివాస్ రెడ్డి, యూత్ కాంగ్రెస్ జిల్లా అధ్యక్షులు ఇస్సార్ ఖాన్ మరియు తదితర మండల నాయకులు, యూత్ నాయకులు, మహిళా నాయకులు, కార్యకర్తలు మరియు రైతులు పాల్గొన్నారు.

## ఉచిత ఆర్టీసీ - మహిళా అభివృద్ధికి అడ్డంకి!

ఉచితాలను తగ్గించండి ఉపాధి కల్పించండి

ప్రభుత్వ ఖజానాపై పెరుగుతున్న భారం

ఆర్థిక స్థిరత్వానికి ముప్పు.! - మొలుగురి పాయల్



హైదరాబాద్ నివాస్ న్యూస్ ఏప్రిల్ 4

"ఉచిత ప్రయోజనాల పేరుతో మహిళల జీవితాల్లో తాత్కాలిక సంతోషం కలిగించినా, దీర్ఘకాలికంగా చూస్తే ఇది రాష్ట్ర ఆర్థిక వ్యవస్థకు ప్రమాదకరం" అని తెలంగాణ మహిళా అభివృద్ధి రాష్ట్ర అధ్యక్షురాలు మోలుమూరి పాయల్ ఆందోళన వ్యక్తం చేశారు. ములుగు నియోజకవర్గంలో నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఆమె మాట్లాడారు.

ఉచితాల వలయంలో అభివృద్ధి అడ్డుకట్ట అవుతోందా?

"ఉచిత ఆర్టీసీ పథకం మహిళలకు ప్రయోజనకరం అనిపించినా, దీని వల్ల ప్రభుత్వ ఖజానాపై పెరిగిన భారం భవిష్యత్తులో అభివృద్ధి పనులను నిలిపివేయవచ్చు. అప్పులపై ఆధారపడుతున్న రాష్ట్ర ఖజానా, పెరుగుతున్న సబ్సిడీలు... ఇవన్నీ ఆర్థిక స్థిరత్వానికి ముప్పుగా మారుతున్నాయి," అని పాయల్ తెలిపారు

"ఉచిత ప్రయోజనాల కన్నా, మహిళలకు ఉద్యోగ అవకాశాలను కల్పించడం ముఖ్యమైంది. గ్రామీణ స్థాయిలో పార్శిక పరిశ్రమలు, కుటీర పరిశ్రమల స్థాపన ద్వారా మహిళలు స్వయం ఉపాధి పొందేలా చేయాలి. ఉచిత శిక్షణ ద్వారా వారిని ఆర్థికంగా బలోపేతం చేయాలి" అని ఆమె సూచించారు.

సామాజిక బాధ్యతతో అభివృద్ధి పథం

"ఉచితాలపై ఆధారపడే జీవితం కన్నా, శ్రమ ఫలితంగా వెలుగొందే జీవితం విలువైనది. ప్రభుత్వం ప్రజల హక్కులను పరిరక్షించడమే కాకుండా, వారి భవిష్యత్తు స్థిరత్వాన్ని కూడా సమర్థంగా రూపొందించాలి" అని పాయల్ అన్నారు.

సాహిత్యాన్ని ఉదహరిస్తూ హెచ్చరిక

శ్రీశ్రీ చెప్పినట్టు – 'బతుకు చెరలో బందీ అయిన నాయీ లాంటి జీవితం కాకుండా శ్రమ ఫలితంగా వెలిగే వెలుగు కావాలి.' వేమన పద్యంలో ఉన్నట్లు – 'ఉచితం ఉనికిని కుదిస్తుంది, ఉపాధి వృద్ధిని చూపుతుంది.'

ప్రభుత్వానికి స్పష్టమైన సందేశం

"ప్రస్తుత ప్రభుత్వం నిజంగా ప్రజల భవిష్యత్తుపై బాధ్యత చూపించాలంటే, ఉచిత ప్రయోజనాలను నియంత్రించి, గ్రామీణ ప్రాంతాల్లో మహిళలకు ఉపాధి అవకాశాలను పరిశీలించాలి. ఇది ఆర్థికాభివృద్ధికి బలం చేకూర్చుతుంది" అని పాయల్ డిమాండ్ చేశారు.

సుస్థిర భవిష్యత్తుకు మార్గదర్శనం

ల"మహిళలు తమ జీవితాల్లో వెలుగొందాలంటే, ఉద్యోగ ఉపాధి అవకాశాల కోసం ఎదురుచూసే దశలో కాకుండా, అవకాశాలను సృష్టించే స్థాయికి తీసుకెళ్లాల్సిన అవసరం ఉంది. ప్రభుత్వం ఈ విషయాన్ని ప్రాధాన్యతగా పరిగణించాలి – అప్పుడు మాత్రమే ఇది శాశ్వత పరిష్కారంగా మారుతుంది" అని ఆమె పేర్కొన్నారు.

## స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియాకు తాళం వేసి బాధితుల ఆందోళన

నివాస్ న్యూస్ ప్రతినిధి

రాయపర్తి : వరంగల్ జిల్లా రాయపర్తి మండల కేంద్రంలోని స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా కు శుక్రవారం బంగారం బాధితులు తాళాలు వేసి బ్యాంక్ ఎదుట బైఠాయించి ఆందోళన చేపట్టారు. ఈ సందర్భంగా బాధితులు మాట్లాడుతూ మండలంలోని రాయపర్తి, మైలారం, మహబూబ్ నగర్, పెరిక వేడు, తదితర గ్రామాలకు చెందిన బ్యాంకు ఖాతాదారులు తమ అవసరాల నిమిత్తం తమ వద్దనున్న బంగారు ఆభరణాలను బ్యాంకులో తాకట్టు పెట్టి రుణాలను తీసుకున్నట్లు చెప్పారు. గతేడాది నవంబర్ మాసంలో బ్యాంకులో దొంగలు పడి తాము కుదవపెట్టిన బంగారు ఆభరణాలను దోచుకెళ్లారని వివరించారు. బ్యాంకులో దోపిడీ జరిగిన విషయాన్ని తెలుసుకున్న తామంతా



బ్యాంకు వద్దకు వచ్చి బ్యాంకర్లతో మాట్లాడగా గోల్డ్ లోన్ తీసుకున్న వారికి ఎటువంటి నష్టం జరగకుండా పరిహారం కట్టిస్తామని చెప్పారన్నారు. కానీ తాము కుదవ పెట్టిన బంగారం ఇవ్వాలని కోరుతూ గత ఐదు నెలలుగా బ్యాంకు చుట్టూరా తిరుగుతున్న బ్యాంక్ అధికారులు పట్టించుకోవడంలేదని ఆవేదన వ్యక్తం చేశారు. తమకు న్యాయం జరిగేంత వరకు బ్యాంకు ఎదుట బైఠాయించి బ్యాంకు కార్యకలాపాలను అడ్డుకుంటామని తెలిపారు. జిల్లా ఉన్నతాధికారులు స్పందించి బంగారం బాధితులకు న్యాయం చేసేందుకు చర్యలు చేపట్టాల్సిందిగా విజ్ఞప్తి చేశారు.

# శ్రీరామనవమి శోభా యాత్ర సందర్భంగా తీసుకోవాల్సిన జాగ్రత్తలపై.

## ఇతర వర్గాలను కించపరిచే పాటలు, ప్రసంగాలు వద్దు

హైదరాబాద్ నివాస్ న్యూస్ ఏప్రిల్ 4

కమాండ్ కంట్రోల్ రూమ్ ద్వారా నిరంతర పర్యవేక్షణ వివిధ శాఖల అధికారులతో సమన్వయ సమావేశంలో సీపీ సీవీ ఆనంద్ హైదరాబాద్ సిటీ: నగరంలో నిర్వహించే శ్రీరామ నవమి శోభాయాత్రకు దేశ వ్యాప్తంగా గుర్తింపు ఉందని, శోభాయాత్రను శాంతియుతంగా, ప్రశాంతంగా నిర్వహించుకోవాలని నగర సీపీ సీవీ ఆనంద్ సూచించారు. శ్రీరామనవమి శోభా యాత్ర సందర్భంగా తీసుకోవాల్సిన జాగ్రత్తలపై వివిధ శాఖల అధికారులతో సీతారాంబాగ్‌లోని ద్రౌపది గార్డెన్‌లో నిర్వహించిన సమన్వయ సమావేశంలో సీపీ సీవీ ఆనంద్ పాల్గొని పలు సూచనలు చేశారు. ఈసందర్భంగా సీపీ మాట్లాడుతూ.. శోభాయాత్ర సందర్భంగా ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరుగకుండా 20 వేల మంది పోలీసులతో పటిష్ట బందోబస్తు ఏర్పాట్లు చేశామని తెలిపారు. యాత్రలో షీటీమ్స్, సీసీఎస్, టాస్క్‌ఫోర్స్ సిబ్బందితో పూర్తిస్థాయిలో నిఘా ఏర్పాటు చేశామన్నారు. శోభాయాత్రను డ్రోన్‌లు, సీసీ కెమెరాలతో కమాండ్ కంట్రోల్ రూము నుంచి పర్యవేక్షిస్తామని తెలిపారు. సీతారాంబాగ్ నుంచి హనుమాన్ వ్యాయామశాల వరకు కొనసాగుతున్న శ్రీరామ నవమి శోభా యాత్రలో విగ్రహాల ఎత్తు గురించి జాగ్రత్తలు తీసుకోవడంతోపాటు, ప్రశాంతంగా జరిగేలా పోలీసులకు సహకరించాలని కోరారు. యాత్రను మధ్యాహ్నం ప్రారంభించేలా చర్యలు తీసుకోవాలని, గత అనుభవాలను దృష్టిలో పెట్టుకొని ముందస్తుగా ట్రయల్ రన్ చేపట్టాలని నిర్వాహకులకు సూచించారు. నిర్వాహకులు డ్రోన్లను వినియోగించేందుకు ముందస్తు అనుమతులు తీసుకోవాలన్నారు. పెద్ద శబ్దాలతో డీజే వినియోగించడం వల్ల ప్రజలకు ఇబ్బందులు తలెత్తుతున్న దృష్ట్యా, సౌండ్ సిస్టం వినియోగించుకోవాలని నిర్వాహకులకు సీపీ సూచించారు. శోభా యాత్ర ప్రశాంతంగా



ముగిసేలా వివిధ శాఖల అధికారులతో సమన్వయంతో పనిచేయాలని సూచించారు. జీహెచ్ఎంసీ అడిషనల్ కమిషనర్ మాట్లాడుతూ.. శోభా యాత్రలో ఇబ్బందలు తలెత్తకుండా రోడ్ల మరమ్మతు, లైటింగ్, వసతులు ఏర్పాటు చేస్తున్నామని తెలిపారు. మంగళ్‌హాట్ నుంచి పురానాపూల్, జుమ్మేరాత్ బజార్, సిద్ది అంబర్ బజార్, అఫ్జల్‌గంజ్, గౌలిగూడ, కోఠి, ఆంధ్రాబ్యాంక్ చౌరస్తా మీదుగా హనుమాన్ వ్యాయామశాల వరకు ఓపెన్ టాప్ జీప్‌లో ప్రయాణిస్తూ రూట్‌ను పరిశీలించారు. ఈసమన్వయ సమావేశంలో అడిషనల్ సీపీ విక్రం సింగ్ మాన్, జాయింట్ సీపీ ట్రాఫిక్ జోయల్ డేవిస్, డీసీపీలు, భాగ్యనగర్ శ్రీరామనవమి ఉత్సవ సమితి సభ్యులు, ఆర్ అండ్ బీ, విద్యుత్, అగ్నిమాపక శాఖ, ఆర్టీసీ, జలమండలి, ఆర్‌టీఏ, వైద్యశాఖ అధికారులు పాల్గొన్నారు..

# మోదీ నిర్ణయం చరిత్రను తిరగరాస్తోంది!" - చుంచు కుమార్

న్యూఢిల్లీ ప్రత్యేక ప్రతినిధి నివాస్ న్యూస్ఏప్రిల్ 4



కేంద్ర ప్రభుత్వం తీసుకొచ్చిన చట్ట సవరణ బిల్లు దేశ ప్రజాస్వామ్య చరిత్రలో తిరుగులేని మైలురాయి అయిందని, ఈ చట్టంతో మత రాజకీయాలకు గట్టి చెక్ పడిందని అఖిల భారతీయ ఎలక్ట్రానిక్ జర్నలిస్ట్ యూనియన్ రాష్ట్ర అధ్యక్షులు చుంచు కుమార్ ప్రకటించారు. "ఈ చట్టం కేవలం భూసేకరణ కోసం కాదు.. ఇది వాస్తవానికి ప్రజల న్యాయమైన హక్కులను తిరిగి కట్టబెట్టే చైతన్య చర్య. మతరహిత ప్రజాస్వామ్యానికి ఇది బలమైన పునాది. మోదీ ప్రభుత్వం తీసుకున్న ఈ నిర్ణయం దేశ భవిష్యత్తును ప్రభావితం చేసే స్థాయిలో ఉంది. మోదీ దేశానికి మేలు చేసే నాయకుడు. ఆయన నాయకత్వంలో దేశం చైతన్య బాటలో పయనిస్తోంది," అని చుంచు కుమార్ పేర్కొన్నారు. ఈ బిల్లుతో వేలాది మంది పేదలు, రైతులు తమ హక్కులను తిరిగి పొందే అవకాశం ఏర్పడుతుందని, ప్రభుత్వ భూములను మతరంగు వ్యాపారాల కోసం వినియోగించడం అనైతికమని ఆయన ఆగ్రహం వ్యక్తం చేశారు. మతం పేరుతో సాగుతున్న ఆక్రమణలపై నిలువెత్తు పోరాటానికి ఇది నాంది అని అభిప్రాయపడ్డారు. దేశంలోని 9 లక్షల ఎకరాల ప్రభుత్వ భూములను రక్షించే చట్టాన్ని పార్లమెంటు ఆమోదించిందంటే, అది కేవలం ఒక చట్టం కాదు దేశ న్యాయవ్యవస్థలో చరిత్రను తిరగరాసే నిర్ణయం అని చుంచు కుమార్ వ్యాఖ్యానించారు. "మోదీ తీసుకున్న ఈ ధైర్యవంతమైన నిర్ణయం వల్ల ప్రజలలో చైతన్యం ఏర్పడుతోంది. ఇది మత రాజకీయాలను తుడిచిపెట్టే శక్తిగా మారుతుంది. ప్రజాస్వామ్య భావనను నిలబెట్టే నూతన ఆరంభం ఇది. మోదీ దేశానికి ఆదర్శ నాయకుడు. దేశ భవిష్యత్తు కోసం ఇటువంటి చట్టాలు అవసరం. మతరహిత భారతాన్ని నిర్మించేందుకు ఇది ప్రథమ మెట్టు," అని ఆయన స్పష్టం చేశారు. జనతా మద్దతుతో చట్టసభల ద్వార ఆమోదం పొందిన ఈ బిల్లుకు అన్ని వర్గాల ప్రజల నుంచి శుభాకాంక్షలు వెల్లువెత్తుతున్నాయి. ఇకపై ప్రభుత్వ భూములు ప్రజల కోసమే ఉపయోగించబడాలని చుంచు కుమార్ ఆకాంక్ష వ్యక్తం చేశారు.

# సన్న బియ్యం పంపిణీ పై లబ్ధిదారుల సంబరం

పేదలకు కడుపునిండా అన్నం పెట్టాలన్న సంకల్పానికి నీరాజనం బియ్యం క్వాలిటీ బాగుందని ఇలాంటి బియ్యం ఊహించలేదని సంతోషం వ్యక్తం చేస్తున్న లబ్ధిదారులు ఒక్కో కుటుంబానికి ప్రతినెల 1200 రూపాయలు, ఏటా 14,400 దాకా మిగులు. సన్నబియ్యంతో రాష్ట్ర ప్రజలకు మొత్తం 10 వేల కోట్లకు పైగా ఆదా




హైదరాబాద్ నివాస్ న్యూస్ ఏప్రిల్ 4

సన్న బియ్యం పంపిణీలు రాష్ట్రవ్యాప్తంగా వెల్లి విరుస్తున్న ఆనందం. డాక్టర్ ధనసరి సీతక్క (పంచాయతీరాజ్, గ్రామీణ అభివృద్ధి మరియు మహిళా శిశు సంక్షేమ శాఖ మంత్రి)

# తెలంగాణలో రెండు వేల గెజిటెడ్ పోస్టులకు త్వరలో నోటిఫికేషన్?



హైదరాబాద్ నివాస్ న్యూస్ ఏప్రిల్ 04

తెలంగాణ రాష్ట్రంలో మళ్లీ కొలువుల జాతర షురూ కానుంది. ఎస్సీ వర్గీకరణ బిల్లుపై గవర్నర్ సంతకం చేసిన వెంటనే కొత్తగా పోస్టులు భర్తీ చేసేందుకు రాష్ట్రం ప్రభుత్వం సిద్ధంగా ఉంది. మొదటగా 2వేల గెజిటెడ్ పోస్టుల భర్తీ, తర్వాత 5వేల పోస్టులతో డీఎస్సీ నోటిఫికేషన్ ఇవ్వాలని భావిస్తున్నట్లు తెలుస్తోంది. వీటితోపాటు ఇప్పటికే ప్రకటించిన జాబ్ క్యాలెండర్ ప్రకారం మిగతా డిపార్ట్ మెంట్లలో ఖాళీగా ఉన్న పోస్టులను భర్తీ చేసేందుకు రాష్ట్రంలోని రేవంత్ రెడ్డి ప్రభుత్వం ప్లాన్ చేస్తోంది.గత ఏడాది ఆగస్టులో ప్రభుత్వం జాబ్ క్యాలెండర్ ప్రకటించింది. ఏయే ఉద్యోగాలు భర్తీ చేయనున్నారు. ఏ నెలలో ఏ నోటిఫికేషన్ వస్తుంది. పరీక్షలు ఎప్పుడు నిర్వహిస్తున్న విషయాలన్నీ అందులో పేర్కొంది. కానీ ఆ లూపే ఎస్సీ వర్గీకరణకు సుప్రీంకోర్టు ఆమోద ముద్ర వేయడంతో ఉద్యోగాల భర్తీకి బ్రేక్ పడింది. ఎస్సీ కులాల్లోని ఆర్థిక, సామాజిక పరిస్థితుల మేరకు ఆయా కులాలకు రిజర్వేషన్లు ఫైనల్ చేసిన తర్వాతే కొత్త నోటిఫికేషన్లు ఇవ్వాలని ప్రభుత్వం భావించింది. ఆలస్యం చేయకుండా జ్యూడీషియల్ కమిషన్ను ఏర్పాటు చేసింది. ఆ కమిషన్ ఇచ్చిన సిఫార్సుల మేరకు వర్గీకరణ ప్రాసెస్ పూర్తి చేసి దానిని అసెంబ్లీలో పెట్టి ఆమోదం తీసుకున్నది. ఆ బిల్లు గవ ర్నర్ సంతకం కోసం రాజ్ భవన్ కు పంపించారు. రెండు మూడు రోజుల్లో గవర్నర్ ఆమోదించి ప్రభు త్వానికి పంపించనున్నట్లు సమాచారం. ప్రస్తుతం 2వేల గెజిటెడ్ ఆఫీసర్ల పోస్టులు భర్తీ చేసేందుకు ప్రభుత్వం సిద్ధంగా ఉన్నట్లు సమాచారం. ఇప్పటికే ఏయే శాఖలో ఎన్ని పోస్టు లు ఖాళీగా ఉన్నాయో గుర్తించి వాటిని భర్తీ చేసేందుకు గ్రీన్ సిగ్నల్ కూడా ఇచ్చింది. వర్గీకరణ ప్రకారం రోస్టర్ పాయింట్స్ ఫిక్స్ అయిన వెంటనే దీనికి సంబంధిం చిన నోటిఫికేషన్ ఇవ్వాలని ప్లాన్ చేస్తుంది.

# వామనరావు దంపతుల హత్య కేసును నేడు విచారించిన ధర్మాసనం

హైదరాబాద్ నివాస్ న్యూస్ ఏప్రిల్ 04



తెలంగాణ రాష్ట్రంలో సంచారం సృష్టించిన గట్టు వామన్ రావు దంపతుల హత్య కేసుపై నేడు సుప్రీంకోర్టులో విచారణ జరిగింది. జస్టిస్ ఎంఎం సుందరేష్, జస్టిస్ రాజేష్ బిందాల్ ధర్మాసనం ఈ కేసును పరిశీలించింది. హత్యకు గురయ్యే ముందు వామన్ రావు మాట్లాడిన వీడియో లో పుట్ట మధు పేరు ఉందా? లేదా? అనే అంశంపై రాష్ట్ర ప్రభుత్వం అఫిడవిట్ దాఖలు చేయాలని సుప్రీంకోర్టు ఆదేశించింది. అలాగే, కేసుకు సంబంధించిన అన్ని రికార్డులను కోర్టుకు సమర్పించాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని ఆదేశించింది. ఈ అంశంపై పూర్తి పరిశీలన తర్వాతే సీబీఐ విచారణ జరపాలా లేదా అన్న విషయాన్ని నిర్ణయిస్తామని ధర్మాసనం స్పష్టం చేసింది. తదుపరి విచారణను నాలుగు వారాలకు వాయిదా వేసింది. ఇదిలా ఉండగా..ఈ ఏడాది ఫిబ్రవరిలో కూడా న్యాయ వాది గట్టు వామనరావు దంపతుల హత్య కేసుపై సుప్రీంకోర్టులో విచారణ జరిగింది. కోర్టు ఆదేశిస్తే దర్యాప్తు చేపట్టడానికి అభ్యంతరం లేదని సీబీఐ తరఫు న్యాయవాది తెలిపారు. తెలంగాణ ప్రభుత్వం కూడా ఈ కేసును సీబీఐకి అప్ప గించేందుకు అభ్యంతరం లేదని ఇప్పటికే చెప్పింది. న్యాయవాదులైన దంపతులు ఇద్దరినీ కోర్టు ప్రాంగణంలోనే హత్య చేశారని.. దీనికి సంబం ధించిన వీడియోలన్నీ ఉన్నాయని వామనరావు తండ్రి గట్టు కిషన్‌రావు తరఫు న్యాయవాది కోర్టుకు తెలిపారు. అందరూ చూస్తుండగానే ఇద్దరినీ అత్యంత కిరాత కంగా చంపారన్నారు.అవే వీడియోలు టీవీ ఛానళ్లలో ప్రసారమయ్యాయని చెప్పారు. కేసు దర్యాప్తు నిష్పాక్షికంగా జరగడం లేదని ఆరోపించారు. తమపై లేని ఆరోపణలు చేసి నిందితులుగా చేర్చా రని.. కేసును కొట్టివేయాలని పుట్ట మధు తరఫు న్యాయవాదులు కోర్టును కోరారు. మరణ వాంగ్మూలంలో ఎవరి పేరూ చెప్పలేదని.. కావాలంటే దానికి సంబం ధించిన వివరాలు కోర్టుకు అందిస్తామన్న తెలిపారు. మరణ వాంగ్మూలాన్ని ట్రాన్స్‌క్రిప్ట్ చేసి ఇస్తామని.. దీనికి సమయం ఇవ్వాలని విజ్ఞప్తి చేశారు. అనంతరం తదుపరి విచారణను జస్టిస్ ఎంఎం సుందరేశ్, జస్టిస్ రాజేశ్ బిందాల్ ధర్మాసనం వాయిదా వేసింది. తాజాగా మరోసారి విచారణ జరిగింది.

# ఎన్ హెచ్ ఆర్ సి. సూర్యాపేట పట్టణ అధ్యక్షులుగా నెల్లుట్ల వెంకటేశ్వరరావు


## నియామకం పత్రం అందించిన రాష్ట్ర అధ్యక్షులు డాక్టర్ మొగుళ్ళ భద్రయ్య



సూర్యాపేట జిల్లా నివాస్ న్యూస్ ఏప్రిల్ 4

సూర్యాపేట టౌన్ జాతీయ మానవ హక్కుల కమిటీ (ఎన్ హెచ్ ఆర్ సి) సూర్యాపేట పట్టణ అధ్యక్షులుగా సూర్యాపేట కు చెందిన నెల్లుట్ల వెంకటేశ్వరరావు ను నియమిస్తూ రాష్ట్ర అధ్యక్షులు డాక్టర్ మొగుళ్ళ భద్రయ్య నియామక పత్రం అందించినట్లు సూర్యాపేట జిల్లా అధ్యక్షురాలు పిడమర్తి నాగేశ్వరి జిల్లా ప్రధాన కార్యదర్శి మేహేందికార్ సందీప్ తెలిపారు. ప్రజా సమస్యల పరిష్కారమే ధ్యేయంగా ప్రజలకు ప్రభుత్వానికి వారధిగా ఉంటూ బలమైన లీగల్ ప్రొసీజర్ తో ముందుకు పోతున్న జాతీయ మానవ హక్కుల కమిటీ (ఎన్ హెచ్ ఆర్ సి) రాష్ట్ర కమిటీ ఆదేశాల మేరకు పనిచేయాలని ఆదేశించినట్లు తెలిపారు.ఈ సందర్భంగా నెల్లుట్ల వెంకటేశ్వరరావు మాట్లాడుతూ తన నియామకానికి సహకరించిన రాష్ట్ర అధ్యక్షులు డాక్టర్ మొగుళ్ళ భద్రయ్య సార్,జిల్లా అధ్యక్షురాలు పిడమర్తి నాగేశ్వరి,ప్రధాన కార్యదర్శి మేహేందికార్ సందీప్,ఉపాధ్యక్షులు కోటాచారి,జిల్లా అధికార ప్రతినిధి నామ వేణు లకు కృతజ్ఞతలు తెలిపారు.తన పదవిని నిజాయితీగా నిర్వహిస్తానని ఆయన తెలిపారు.

# శ్రీశైలం ఆలయానికి వెళ్తుండగా ఘాట్ రోడ్లో మంటలు జలరేగి కారు దగ్ధం



నంద్యాల జిల్లా నివాస్ న్యూస్ ఏప్రిల్ 4

నంద్యాల జిల్లాలోని శ్రీశైలం ఆలయానికి వెళ్తుండగా నల్లమల ఘాట్ రోడ్డులో మంటలు చెలరేగి యాత్రికుల కారు దగ్ధం అయ్యింది. గుంటూరుకు చెందిన యాత్రికులు ఇన్నోవా కారులో శ్రీశైలం మల్లన్న దర్శనానికి వెళ్తుండగా.. ఈ ఘటన చోటు చేసుకుంది. చిన్నారుట్ల సమీపంలో కారు ఇంజిన్ భాగంలోని బ్యాటరీలో షార్ట్ సర్క్యూట్‌తో పొగలు వచ్చాయి. దీంతో అప్రమత్తమైన వారు ఆ కారులో నుంచి బయటకు దిగారు. ఇక, క్షణాల్లో మంటలు చెలరేగి కారు మొత్తం వ్యాపించాయి. కారులో నుంచి భక్తులు దిగడంతో ప్రాణాపాయం తప్పింది. ఫారెస్ట్‌లోకి మంటలు వ్యాపించకుండా అధికారులు చర్యలు తీసుకున్నారు.

# గురుకుల పాఠశాలలో స్టూడెంట్స్ కలిసి బువ్వ తిన్న మంత్రి సీతక్క.

## చదువుతోపాటు సంస్కారం నేర్చుకోవాలి:- విద్యార్థులతో ముఖాముఖి సీతక్క

ములుగు నివాస్ న్యూస్ ఏప్రిల్ 4



కాంగ్రెస్ ఫైర్ బ్రాండ్ వనదేవతల వారసురాలు, ములుగు గడ్డపై వికసించిన ఎర్రని మందారం మంత్రి సీతక్క ఈరోజు ములుగు జిల్లా పర్యటనలో భాగంగా గురుకుల పాఠశాలను సందర్శించి, విద్యార్థులతో కలిసి బువ్వ తినడం జరిగింది. తదనంతరం మంత్రి సీతక్క మాట్లాడుతూ.... విద్యను అభ్యసిస్తున్న విద్యార్థిని విద్యార్థులు చదువుకుంటూనే చదువుతోపాటు సంస్కారం నేర్చుకోవాలని, జిల్లాలో విస్తృతంగా నూతన పరిజ్ఞానంతో విద్యా బోధన అందించడం జరుగుతుందని అన్నారు. విద్యా బోధన చేస్తున్న విద్యార్థిని విద్యార్థులు తమ తమ హాస్టల్ లను ఇల్లు లాగా చూసుకుంటూ పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని, కష్టపడే ప్రతి వ్యక్తికి ఎలాంటి వ్యాధులు సోకవని అన్నారు. ప్రతి ఒక్కరూ వ్యాయామం చేస్తూ ధరుద్యాం పెంపొందించుకోవాలని సూచించారు. గత కొద్ది నెలల క్రితం పలు కంపెనీల సహకారంతో పాఠశాలలోని విద్యార్థులకు కంప్యూటర్ కూడా ద్వారా విద్యా బోధన చేయడానికి అవకాశాలను మెరుగుపరచడం జరిగిందని, రానున్న రోజులలో ఆశ్రమ పాఠశా పాఠశాలలో సైతం కంప్యూటర్ ద్వారా నూతన పరిజ్ఞానంతో విద్యా బోధన చేయడం జరుగుతుందని అన్నారు. పట్టణ ప్రాంతాల్లోని విద్యార్థులకు త్వరగా తిన ఇంగ్లీష్ రావడానికి కంప్యూటర్లు ఎంతగానో దోహదపడుతున్నాయని, ప్రభుత్వ పాఠశాలలో విద్యను అభ్యసిస్తున్న విద్యార్థులకు సైతం సులభతరంగా ఇంగ్లీష్ నేర్చుకోవడానికి చర్యలు తీసుకుంటున్నామని అన్నారు.

# బాధిత కుటుంబానికి ఎల్‌వోసీ అందజేత



జనగామ రూరల్ :నివాస్ న్యూస్ ప్రతినిధి జనగామ నియోజకవర్గం గోపరాజుపల్లి గ్రామానికి చెందిన సీనియర్ కాంగ్రెస్ నాయకులు లింగాల నర్సిరెడ్డికి ఆసుపత్రిలో చికిత్స నిమిత్తం ఎల్‌వోసీ అందజేశారు. గత కొన్ని రోజులుగా తీవ్ర అనారోగ్యంతో బాధపడుతూ చికిత్సకోసం ఆర్థిక స్థోమత లేకపోవడంతో జిల్లాకు చెందిన రాష్ట్ర నాయకులు నాగపురి కిరణ్ కుమార్ గౌడ్ స్పందించారు. విషయాన్ని రాష్ట్ర బీసీ సంక్షేమ , రవాణ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ గౌడ్ దృష్టికి తీసుకురాగా స్పందించి రూ. 2.50 లక్షల ఎల్‌వోసి మంజూరు చేయించారు. ఎల్‌వోసీ మంజూరు పత్రాన్ని వారికుటుంబసభ్యులకు ఆసుపత్రిలో నాగపురి కిరణ్ కుమార్ అందజేశారు.ఈ సందర్భంగాబాధిత కుటుంబసభ్యులు మాట్లాడుతూ సీఎంఆర్ఎఫ్ ని మంజూరు చేయించిన మంత్రి పొన్నం ప్రభాకర్ కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో జనగామ జిల్లా ఎస్సీ సెల్ అధ్యక్షులు గనిపాక మహేందర్, సీనియర్ కాంగ్రెస్ నాయకులు శామీర్పేట నర్సింగరావు, కె.కరుణాకర్ రెడ్డి, కొన్నే మహేందర్ రెడ్డి, కిసాన్ సెల్ రాజిరెడ్డి, లింగాల రాజేందర్ రెడ్డి, ఉదయ్ పాల్గొన్నారు.

# తెల్ల రేషన్ కార్డు తో దరఖాస్తు చేసుకోవచ్చు?



హైదరాబాద్ నివాస్ న్యూస్ ఏప్రిల్ 4

నిరుద్యోగ యువతకు ఉపాధి కల్పించేందుకు తెలంగాణ ప్రభుత్వం రాజీవ్ యువ వికాసం పథకాన్ని ప్రారంభించిన విషయం తెలిసిందే. ఈ పథకం ద్వారా ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీలు, వర్గాల వారికి రూ.లక్ష నుంచి రూ.4లక్షల వరకు ఆర్థిక సహాయంను ప్రభుత్వం అందించనుంది. రాయితీలు, బ్యాంకు రుణాల ద్వారా సొంతంగా వ్యాపారాలు ప్రారంభించ డానికి ప్రభుత్వం సహాయం చేస్తుంది. దీంతో ఈ పథకా నికి భారీ దరఖాస్తులు వస్తున్నాయి.రాజీవ్ యువ వికాసం పథకంకు దరఖాస్తు చేసుకునేందుకు ఏప్రిల్ 1వ తేదీ వరకు తొలుత ప్రభుత్వం అవకాశం కల్పించింది. అయితే, ఈ గడువును ఏప్రిల్ 14వ తేదీ వరకు పొడిగించింది. ఈ పథకం కింద ఏప్రిల్ 3వ తేదీ వరకు 7లక్షలకు పైగా దరఖాస్తులు వచ్చినట్లు అధికారులు తెలిపారు. మరోవైపు సర్వర్ బిజీగా మారడంతో ధ్రువ పత్రాల జారీ చాలా నెమ్మదిగా కొనసాగుతుంది. ఆదాయ ధ్రుపవత్రాల కోసం దరఖాస్తుదారులు ఇబ్బందులు తలెత్తుతున్న సందర్భంలో స్పందించిన ప్రభుత్వం. తెల్లరేషన్ కార్డుతో దరఖా స్తులు చేసుకోవడానికి అవకాశం కల్పిస్తున్నట్లు ప్రకటించింది.రాజీవ్ యువ వికాసం పథకంపై బీసీ కా ర్పొరేషన్ ఎండీ మల్లయ్య భట్టు మాట్లాడుతూ కీలక విషయాన్ని చెప్పారు. రేషన్ కార్డు లేదా ఫుడ్ సెక్యూరిటీ కార్డు ఉన్నవారు ఈ పథకానికి అప్లికేషన్ కోసం ఇన్ కమ్ సర్టిఫికేట్ సమర్పించాల్సిన అవసరం లేదని క్లారిటీ ఇచ్చారు. రేషన్ కార్డు లేదా ఫుడ్ సెక్యూరిటీ కార్డు లేని వారు మీ సేవా నుంచి తీసుకున్న ఇన్ కమ్ సర్టిఫికేట్ అప్లికేషన్ నెంబర్ ను అందించాల్సి ఉంటుందని తెలిపారు. అలాగే 2016 తరువాత మీ సేవా కేంద్రాల ద్వారా జారీ అయిన కుల ధ్రువీకరణ పత్రం ఉంటే చాలని, కొత్త సర్టిఫికేట్ కోసం మళ్లీ అప్లయ్ చేసుకోవాల్సిన అవసరం లేదని పేర్కొన్నారు. అర్హులైన దరఖా స్తులు నింపి మండల, మున్సిపల్ కార్యాలయాల్లో ఇవ్వాలని సూచించారు.

# ఆంధ్ర ప్రదేశ్ లో 38 మార్కెట్ కమిటీలకు చైర్మన్ల ప్రకటన

| S No | Constituency | AMC | Name of the Chairman | Party |
|---|---|---|---|---|
| 1 | Tuni | Tuni | Ankamreddy Satya Venkata Suryanarayana (Ramesh) | TDP |
| 2 | Raptadu | Raptadu | B.Sudhakar Chowdary | TDP |
| 3 | Prathipad | Prathipad | Baddi Mani | TDP |
| 4 | Pedana | Pedana | Bhimuni Anantalakshmi | JSP |
| 5 | Gudivada | Gudivada | Chatragadda Ravi Kumar | TDP |
| 6 | Nagari | Puttur | D.S.Ganesh | TDP |
| 7 | Darsi | Darsi | Daram Nagaveni | TDP |
| 8 | Payakaraopet (SC) | Payakaraopeta | Devara Satyanarayana | TDP |
| 9 | Gannavaram | Gannavaram | Garikapati Siva Shankar | JSP |
| 10 | Vemuru (SC) | Vemuru | Gottipati Jaya Venkata Purna Kumari | TDP |
| 11 | Parchur | Parchur | Gunji Venkatrao | TDP |
| 12 | Vinukonda | Ipur | Jarapala Ramulu Bai | TDP |
| 13 | Undi | Undi | Juttuga Nagaraju | JSP |
| 14 | Vizianagaram | Vizianagaram | Karrothu Venkata Narsingarao | TDP |
| 15 | Palacole | Palakole | Kodi Vijaya Bhaskar | TDP |
| 16 | Kothapeta | Alamuru | Kothapalli Venkatalakshmi | JSP |
| 17 | Chirala | Chirala | Kowtharapu Janardhana Rao | TDP |
| 18 | Bhimili | Bheemunipatnam | Kurimina Rama Swamy Naidu | JSP |
| 19 | Santhanuthalapadu (SC) | Maddipadu | Mannam Rajeswari | TDP |
| 20 | Repalle | Repalle | Mathi Anuradha | TDP |
| 21 | Vinukonda | Vinukonda | Meesala Murali Krishna | TDP |
| 22 | Narasaraopet | Rompicherla | Mondithoka Rani | TDP |
| 23 | Peddapuram | Peddapuram | Nune Manga Lakshmi | TDP |
| 24 | Repalle | Kuchinapudi | Ogiboyina Venkateswara Rao | TDP |
| 25 | Gajapathinagaram | Gajapathinagaram | P.V.V.Gopal Raju | TDP |
| 26 | Narasannapeta | Narasannapeta | Pagoti Uma Maheswari | TDP |
| 27 | Rajam | Rajam | Pogiri Krishnaveni | JSP |
| 28 | Giddalur | Cumbum | Punuru Bhupal Reddy | TDP |
| 29 | Jammalamadugu | Yerraguntla | Ramireddypalli Nagaraju | BJP |
| 30 | Tiruvuru (SC) | Tiruvuru | Regalla Lakshmi Anitha | TDP |
| 31 | Kamalapuram | Kamalapuram | Sirigireddy Raghavareddy | TDP |
| 32 | Narasannapeta | Jalumuru | Tarra Balaram | TDP |
| 33 | Addanki | Santamaguluru | Telaprolu Ramesh | TDP |
| 34 | Rayadurgam | Rayadurg | Undala Hanumantha Reddy | TDP |
| 35 | Mangalagiri | Duggirala | Unnam Jhansi Rani | TDP |
| 36 | Nandikotkur (SC) | Nandikotkur | Veeram Prasada Reddy | TDP |
| 37 | Gopalapuram (SC) | Gopalapuram | Yaddanapudi Brahma Raju | TDP |
| 38 | Kanigiri | Kanigiri | Yarava Ramadevi | TDP |

ఆంధ్ర ప్రదేశ్ నివాస్ న్యూస్ ఏప్రిల్ 4

38 ఏ ఎం సి చైర్మన్ల పదవుల్లో టీడీపీ–31, జనసేన–6, బీజేపీ–1

# తమిళనాడు బీజేపీ అధ్యక్షుడు అన్నామలై రాజీనామా



ఆంధ్ర ప్రదేశ్ నివాస్ న్యూస్ ఏప్రిల్ 4

త్వరలో కొత్త అధ్యక్షుడిని ఎన్నుకుంటాం–అన్నామలై

## ఇసుక అక్రమ రవాణాపై చర్యలు : ఎస్పీ నరసింహ

అర్వపల్లి, ఏప్రిల్ 04 :నివాస్ న్యూస్ ప్రతినిధి ఇసుక అక్రమ రవాణా జరగకుండా పోలీసులు తనిఖీ చేసి అక్రమార్కులపై చర్యలు తీసుకోవాలని సూర్యాపేట జిల్లా ఎస్పీ నరసింహ అన్నారు. శుక్రవారం అర్వపల్లి పోలీస్ స్టేషన్ను ఆయన ఆకస్మికంగా తనిఖీ చేశారు. స్టేషన్ పరిసరాలను, సీజ్ చేసిన వాహనాలను పరిశీలించారు. అలాగే రిసెప్షన్, ఫిర్యాదు నిర్వహణ, స్టేషన్ రికార్డ్స్, హిస్టరీ షీట్స్, మండల భౌగోళిక స్థితి, నేరాల నమోదు, కేసుల స్థితిగతులు, కోర్టు క్యాలెండర్, సాంకేతికత మొదలగు వాటిని పరిశీలించారు. అక్రమ రవాణా, అసాంఘిక కార్యకలాపాలను నిరోదించాలని ఆదేశించారు.

# రేషన్‌కార్డు దరఖాస్తుల క్షేత్రస్థాయి పరిశీలన



నివాస్ న్యూస్ ప్రతినిధి

బోనకల్లు, ఏప్రిల్ 4 : ప్రజా పాలన కార్యక్రమంలో కొత్త రేషన్ కార్డుల కోసం దరఖాస్తు చేసుకున్న కుటుంబాలను క్షేత్రస్థాయిలో పరిశీలించాలని జిల్లా జాయింట్ కలెక్టర్ శ్రీనివాస్ రెడ్డి ఆదేశాలు జారీ చేశారు. దీంతో శుక్రవారం బోనకల్లు మండల వ్యాప్తంగా 22 గ్రామాల్లో రెవెన్యూ అధికారులు క్షేత్రస్థాయిలో పరిశీలన కార్యక్రమాన్ని చేపట్టారు. ఈ సందర్భంగా తాసీల్దార్ అనిశెట్టి పున్నం చందర్ మాట్లాడుతూ.. ఇటీవల జరిగిన ప్రజా పాలన కార్యక్రమంలో అర్హులు కొత్త రేషన్ కార్డుల కోసం దరఖాస్తు చేసుకోవడం జరిగిందన్నారు.

ఈ దరఖాస్తులను గ్రామాల వారీగా రెవెన్యూ ఇన్స్పెక్టర్లు, సిబ్బంది క్షేత్రస్థాయిలో పరిశీలిస్తున్నట్లు తెలిపారు. మండల వ్యాప్తంగా 2,988 మంది కుటుంబాలు రేషన్ కార్డుల కోసం దరఖాస్తు చేసుకున్నట్లు చెప్పారు. వారి వివరాలను స్వయంగా పరిశీలించి సంబంధిత ఆధారాలను తీసుకుని మొబైల్ యాప్ లో నమోదు చేసుకోవడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో ఆర్ఐలు నవీన్, మైతిలి, నాగార్జున రెడ్డి, రెవెన్యూ సిబ్బంది, పంచాయతీ కార్యదర్శులు పాల్గొన్నారు.

# వైరాలో ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ పాఠశాల నిర్మాణానికి స్థల పరిశీలన



నివాస్ న్యూస్ ప్రతినిధి

కారేపల్లి, ఏప్రిల్ 04 : విద్య ప్రాధాన్యత అంశంగా ప్రభుత్వ లక్ష్యం మేరకు, విద్యార్థులకు ప్రపంచంతో పోటీపడే విద్య అందే దిశగా పటిష్ట చర్యలు తీసుకుంటామని ఖమ్మం జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ తెలిపారు. వైరా పట్టణంలో నూతనంగా నిర్మించే యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ పాఠశాలకు అనువైన స్థలాలను అధికారులతో కలిసి కలెక్టర్ శుక్రవారం పరిశీలించారు. ముందుగా కే.వి.సి.ఎం కళాశాల, అనంతరం తెలంగాణ గురుకుల పాఠశాలలను సందర్శించి నిర్మాణ సాధ్యాసాధ్యాలను పరిశీలించారు. ఈ సందర్భంగా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ మాట్లాడుతూ.. యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ పాఠశాలల ఏర్పాటు ద్వారా వేలాది మంది విద్యార్థులు విద్య అభ్యసిస్తారని దానికి అనుగుణంగా అనువైన స్థలం కోసం చూస్తున్నట్లు తెలిపారు. పాఠశాలలో చదువుకునే విద్యార్థులకు మంచి వాతావరణం కల్పించడం ముఖ్యమని, ఇందులో భాగంగా మౌళిక వసతులు, ప్రభుత్వం ఆలోచనతో ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనారిటీ అన్ని వర్గాల వారికి రెసిడెన్షియల్ సౌకర్యాలు ఒకే చోట కల్పిస్తూ నాణ్యమైన విద్య అందించేందుకు అద్భుతమైన మౌలిక వసతులతో సౌకర్యవంతమైన భవనాలు నిర్మిచేందుకు చర్యలు తీసుకుంటామని తెలిపారు. విద్యతో పాటు క్రీడలను ప్రోత్సహించేలా విద్యార్థులకు అవసరమైన సదుపాయాలను ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ పాఠశాలల్లో కల్పించడం జరుగుతుందన్నారు. క్రీడలు ఆడేందుకు వీలుగా విశాలమైన మైదానాలు, కోర్టుల ఏర్పాటుకు అనువైన స్థలంతో ప్రభుత్వానికి నివేదికలు పంపుతామని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఖమ్మం ఆర్డీఓ నరసింహారావు, వైరా తాసీల్దార్ శ్రీనివాసరావు, గురుకుల పాఠశాల ప్రిన్సిపాల్ రమాదేవి, సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

# తీర్థాల, మారమ్మ తల్లి ఆలయాలకు నూతన కమిటీలు



నివాస్ న్యూస్ ప్రతినిధి

ఖమ్మం రూరల్, ఏప్రిల్ 04 : పాలేరు నియోజకవర్గంలోని ఖమ్మం రూరల్ మండలం తీర్థాల సంగమేశ్వర స్వామి ఆలయం, ఏదులాపురం మున్సిపాలిటీ రెడ్డిపల్లిలోని మారెమ్మ తల్లి ఆలయానికి నూతన కమిటీలను నియమిస్తూ తెలంగాణ ప్రభుత్వ ప్రిన్సిపల్ సెక్రటరీ శైలజా రామయ్యర్ శుక్రవారం ఉత్తర్వులు జారీచేశారు. మంత్రి పొంగులేటి సూచన మేరకు కమిటీ ఎంపిక జరిగింది. సంగమేశ్వర స్వామి ఆలయ చైర్మన్‌గా భూక్యా రావోజీ, సభ్యులుగా బోజెడ్ల లలితమ్మ, బండారు నాగేశ్వరరావు, మాలోతు వెంకటేశ్వర్లు, సింగిరెడ్డి బాస్ రెడ్డి, మద్దెల ఉప్పలయ్య, భూక్యా సేవియా నియమితులయ్యారు. మారెమ్మ తల్లి ఆలయ చైర్మన్‌గా తిప్పిరెడ్డి వీరారెడ్డి, సభ్యులుగా కుసుమ రాజారాములు, నాగండ్ల ఉపేందర్, భట్టు చలమయ్య, చీకటి శ్రీనివాసరావు, వీర్ల వెంకటేశ్, అజ్మీరా వెంకన్న, కందుల అబ్బిరెడ్డి, బానోతు భాస్కర్, బి.కమలమ్మ, కీర్తి లక్ష్మీనారాయణ, దండి రామారావు ఎంపికయ్యారు. ఏడాది పాటు వీరు పదవిలో కొనసాగనున్నారు. తమపై నమ్మకంతో ఆలయ కమిటీలో చోటు కల్పించిన మంత్రి పొంగులేటికి కమిటీ సభ్యులు ఈ సందర్భంగా కృతజ్ఞతలు తెలిపారు.

# వక్ఫ్ బోర్డు భూసేవలపై పార్లమెంటు చట్టబద్ధ నిర్ణయం !

## 9 లక్షల ఎకరాల భూమిని రక్షించిన మోదీ సర్కార్!





హైదరాబాద్ నివాస్ న్యూస్ ఏప్రిల్ 4

భారత పార్లమెంటులో చరిత్రాత్మక పరిణామం చోటుచేసుకుంది. ముస్లిం మతానికి సంబంధించిన వక్ఫ్ బోర్డు ఆస్తుల వ్యవహారంలో కేంద్ర ప్రభుత్వం తీసుకున్న సంస్కరణలు దేశ భూస్వామ్య చరిత్రలో మైలురాయిగా నిలవబోతున్నాయి. గతంలో వివాదాస్పదంగా వక్ఫ్ బోర్డుకు అప్పగించబడిన లక్షల ఎకరాల ప్రభుత్వ భూములను రక్షిస్తూ, అన్ని వర్గాల ప్రజల హక్కులను సమర్థంగా నిలబెట్టే దిశగా కేంద్ర ప్రభుత్వం కీలకంగా అడుగులు వేసింది.

రాజ్యాంగబద్ధంగా పార్లమెంటు ఆమోదం

ఈ వక్ఫ్ బోర్డు సవరణ బిల్లు ఇప్పటికే లోక్‌సభలో 288 సభ్యుల అనుకూలతతో ఆమోదం పొందగా, రాజ్యసభలో కూడా 128 సభ్యులు మద్దతుగా ఓటు వేయడంతో చట్టబద్ధంగా అమలులోకి వచ్చేందుకు మార్గం సుగమమైంది. రాజ్యసభలో మైనారిటీ శాఖ మంత్రి కిరణ్ రిజిజు బిల్లుపై చేసిన దీర్ఘ ప్రసంగం, విపక్షాల ఆందోళనలు, ఏ.ఐ.ఎం.ఐ ఎం.పీ అసదుద్దీన్ ఓవైసీ కాగితాలను చింపిన ఉద్రిక్తతల మధ్య చర్చలు ఉద్వేగంగా జరిగాయి.

చరిత్రను తిరగరాసిన సవరణలు

1954లో నెహ్రూ ప్రవేశపెట్టిన వక్ఫ్ బోర్డు చట్టం ద్వారా 9 లక్షల ఎకరాల భూమిని ముస్లిం మత బోర్డుల అధీనంలోకి అప్పగించగా, 1995లో పీవీ నరసింహారావు ప్రభుత్వం ఆ భూములపై ఇతరులకు హక్కులు ఉండవని చట్టబద్ధంగా ప్రకటించింది. 2013లో మన్మోహన్ సింగ్ ప్రభుత్వం వక్ఫ్ బోర్డుకు అపరిమిత అధికారాలను కల్పిస్తూ చేసిన సవరణలు హిందువుల ఆస్తులపై భద్రతా లోపాన్ని తీసుకువచ్చాయి. అప్పటి నుంచి వాస్తవ యజమానులు తమ హక్కులను కోల్పోయారు.

ప్రజల మద్దతు, న్యాయవాదుల విజ్ఞప్తి

భోపాల్ వంటి నగరాల్లో ప్రజలు ఈ బిల్లుకు మద్దతుగా రోడ్లపైకి వచ్చి ప్రభుత్వ నిర్ణయానికి అండగా నిలిచారు. వాస్తవానికి పేద ముస్లింలకు ఉపయోగపడక, వక్ఫ్ బోర్డు ఆస్తులు ధనవంతుల దందాలకు మాత్రమే ఉపయోగపడుతున్నాయన్న ఆరోపణల మధ్య ఈ చట్టం మార్గదర్శకంగా నిలుస్తోంది.

సుప్రీంకోర్టు న్యాయవాది పిట్టా శ్రీనివాసరెడ్డి ప్రధానమంత్రి నరేంద్ర మోదీ, హోం మంత్రి అమిత్ షా, కిషన్ రెడ్డి, బండి సంజయ్ లకు ధన్యవాదాలు తెలుపుతూ ఈ చట్టాన్ని సమర్థవంతంగా అమలు చేయడానికి ప్రత్యేక గైడ్‌లైన్లు, ప్రభుత్వ ఉత్తర్వులు విడుదల చేసి, ఈ భూములను బీద రైతుల అభివృద్ధికి వినియోగించాలనే విజ్ఞప్తి చేశారు.

భూహక్కులకు న్యాయం – ప్రజాస్వామ్యానికి పునాది

ఈ చట్టం కేవలం భూసేకరణపై మాత్రమే కాదు – ఇది న్యాయమైన హక్కులను రక్షించే ఉద్యమానికి అంకురార్పణ. ప్రజల భూమిపై హక్కును తిరిగి కల్పించే దిశగా తీసుకున్న చర్యగా ఇది చరిత్రలో నిలిచిపోతుంది. మతరహిత ప్రజాస్వామ్య దేశంగా భారతదేశంలో ఇది చైతన్యానికి చిహ్నంగా నిలుస్తోంది.

# ప్రభుత్వ విద్యారంగాన్ని బలోపేతం చేయాలి : గుగులోతు రామకృష్ణ



నివాస్ న్యూస్ ప్రతినిధి

బోనకల్లు, ఏప్రిల్ 04 : రాష్ట్రంలో ప్రభుత్వ విద్యారంగాన్ని మరింత బలోపేతం చేయాలని, ప్రాథమిక పాఠశాలల్లో పూర్వ ప్రాథమిక తరగతులు ప్రారంభించాలని టీఎస్ యూటీఎఫ్ జిల్లా కార్యదర్శి గుగులోతు రామకృష్ణ అన్నారు. శుక్రవారం బోనకల్లులో టీఎస్ యూటీఎఫ్ అధ్యక్షుడు చిన్న రంగారావు అధ్యక్షతన జరిగిన మండల కమిటీ సమావేశంలో ఆయన మాట్లాడారు. ప్రభుత్వం విద్యా విధానాల్లో మార్పు తేవడం వల్ల బడుగు, బలహీన వర్గాల పిల్లలకు నాణ్యమైన విద్య అందుతుందన్నారు. రాబోయే విద్యా సంవత్సరంలో ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థుల నమోదు సంఖ్యను పెంచాలని కార్యకర్తలకు పిలుపునిచ్చారు. రాష్ట్రంలో ఉద్యోగ, ఉపాధ్యాయులకు సంబంధించి రెండో వేతన సవరణ సంఘం రిపోర్టును వెంటనే తెప్పించాలన్నారు. 2023 జులై నుండి నూతన పీఆర్సీ అమలు చేయాల్సిన బాధ్యత రాష్ట్ర ప్రభుత్వంపై ఉందన్నారు. నూతన ప్రభుత్వం అధికారంలోకి వచ్చి 15 నెలలు గడిచినప్పటికీ రాష్ట్ర ఆర్థిక పరిస్థితి బాగా లేదని చెప్తూ ఉపాధ్యాయుల పెండింగ్ బిల్లులు ఇంకా క్లియర్ చేయకపోవడం దారుణమన్నారు.

ఏ రాష్ట్రంలో లేని విధంగా తెలంగాణ రాష్ట్రంలో ఉద్యోగులకు, ఉపాధ్యాయులకు 5 డీఏలు పెండింగ్‌లో ఉండటం విచారకరమన్నారు. ఈ కార్యక్రమంలో టీఎస్ యూటీఎఫ్ జిల్లా నాయకులు సద్దాబాబు, మండల ఉపాధ్యక్షురాలు సౌభాగ్య లక్ష్మి, మండల నాయకులు పి.నరసింహరావు, ఎన్.వెంకటేశ్వర్లు, ఎన్.నిర్మల కుమారి, నరేంద్ర సింహ, యూ.గంగాభవాని పాల్గొన్నారు.

# చిన్నారుల ఆరోగ్య ప్రగతిని పోషణ్ యాప్‌లో నమోదు చేయాలి : గీతాబాయి




నివాస్ న్యూస్ ప్రతినిధి

కారేపల్లి, ఏప్రిల్ 04 : ఖమ్మం జిల్లా సింగరేణి మండలంలోని కొమ్ముగూడెం గ్రామంలో గల 1వ అంగన్‌వాడీ కేంద్రంలో శుక్రవారం చిన్నారులకు అన్నప్రాసన కార్యక్రమం నిర్వహించారు. ఐసిడిఎస్ సూపర్‌వైజర్ టి.గీతాబాయి చిన్నారులచే అన్నప్రాసన చేయించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. అంగన్‌వాడీ కేంద్రానికి వచ్చే చిన్నారులకు ప్రభుత్వం సరఫరా చేసే బాలామృతం, గుడ్లు క్రమం తప్పకుండా అందివ్వాలన్నారు. పోషక లోపం కలిగిన చిన్నారుల పట్ల ప్రత్యేక శ్రద్ధ వహించి, వారి ఎత్తు, బరువుల్లో మార్పు వచ్చే విధంగా కృషి చేయాలన్నారు. నెల నెల చిన్నారుల ఎత్తు, బరువు ఇతర ఆరోగ్య స్థితిగతుల ప్రగతిని పోషణ్ యాప్‌లో నమోదు చేయాలని పేర్కొన్నారు.

# శ్రీ వరహాలక్ష్మీ నరసింహ స్వామి దేవస్థానం భూములను కాపాడండి. ఎమ్మార్పీఎస్ నాయకులకు స్వామివారి భక్తుల విన్నపం.





REGISTRATION & STAMPS DEPARTMENT
GOVERNMENT OF ANDHRA PRADESH
Help Desk? Dial 14544 | Asking bribe? Dial 14400
Department Login | Vendor Login
Menu

PROHIBITED PROPERTY REPORT

District: PRAKASAM
Mandal: SINGARAYAKONDA
Village : SOMARAJU PALLI-(0856004)

| S. No | Survey No | Extent(Unit) | Village Name | Notification Number | Notification Date | Other Reference | Holder Name |
|---|---|---|---|---|---|---|---|
| 1 | 605/A | 26.36 | SOMARAJU PALLI-(0856004) | RCNO.M2/9576/2016 | 04-06-2016 | - | SRI VARAHA LAKSHMI NARASIMHASWAMY TEMPLE |

సింగరాయకొండ **నివాస్ న్యూస్ ప్రతినిధి** ఏప్రిల్ 4. ప్రకాశం జిల్లా సింగరాయకొండ మండలం పాత సింగరాయకొండ గ్రామపంచాయతీ పరిధిలో ఉన్న శ్రీ శ్రీ శ్రీ వరాహ లక్ష్మీనరసింహస్వామి దేవస్థానం కు సంబంధించిన ఆలయ భూములు అన్యాక్రాంతమగుతున్నప్పటికీ ఎండోమెంట్ బోర్డు శాఖలో పనిచేస్తున్న పలువురు అధికారులు నిర్లక్ష్యం వహించడం వెనక ఆంతర్యం ఏమిటని రాజకీయ విశ్లేషకులు ఆరోపిస్తున్నారు అయితే ప్రధానంగా ప్రకాశం జిల్లా సింగరాయకొండ గ్రామపంచాయతీ పరిధిలో సర్వేనెంబర్ 605/a లో 26 ఎకరాల 35 సెంట్లు విలువైన భూమి స్వామివారి కి సంబంధించిన భూమి కలదు అయితే గత రెండు రోజుల క్రితం పలువురు ఎమ్మార్పీఎస్ నాయకులు జిల్లా కేంద్రమైన ఒంగోలు పట్టణంలో ఉండే ఎండోమెంట్ బోర్డు కమిషనర్ నీ కలిసి 605/a లో 12 సెంట్లు విస్తీర్ణం కలిగిన భూమి అన్యాక్రాంతమవుతుందని ఆ భూమిని సత్వరమే కాపాడాలని దేవాదాయ శాఖ కమిషనర్ కి లిఖితపూర్వకముగా పలువురు ఎమ్మార్పీఎస్ నాయకులు వినతిపత్రం ఇవ్వడం జరిగింది. అంతవరకు బాగానే ఉంది కానీ ఎమ్మార్పీఎస్ నాయకులు మరో విషయం మర్చిపోయారు 605/a సర్వే నెంబర్లలో 12 సెంట్లు దేవాదాయ శాఖకు సంబంధించిన ఆలయ భూములు మాత్రమే కావని మొత్తం విస్తీర్ణం 24 ఎకరాల 35 సెంట్లు ఉందని ఈ విషయం కూడా గమనించాలని ఎమ్మార్పీఎస్ నాయకులకు ప్రజలు విజ్ఞప్తి చేస్తున్నారు కానీ ఆలయ భూములు కాపాడే విధానంలో ప్రత్యేక శ్రద్ధ వహించిన ఎమ్మార్పీఎస్ నాయకులకు ప్రజలు ధన్యవాదాలు తెలుపుతున్నారు స్వామివారికి అనగా శ్రీశ్రీశ్రీ వరాహ లక్ష్మీనరసింహస్వామి ఆలయానికి సంబంధించిన భూములు కాపాడే విధానంలో ఎంఆర్పిఎస్ నాయకులు పై విషయం కూడా పూర్తిస్థాయిలో తెలుసుకొని స్వామివారికి సంబంధించిన కోట్లాది రూపాయల విలువ కలిగిన భూములను మొత్తం ఈ సర్వే నెంబర్లు లలో మొత్తం విస్తీర్ణం రికార్డ పూర్వముగా బయటకు తీసి దేవాదాయ శాఖ కమిషనర్ కి తిరిగి వినతి పత్రం ద్వారా లిఖితపూర్వకంగా ఫిర్యాదు చేసి స్వామి వారి ఆలయానికి సంబంధించిన భూమిని కాపాడే విధానంలో ప్రత్యేక శ్రద్ధ వహించి స్వామివారి ఆస్తులను కాపాడగల వారిని అన్ని వర్గాల ప్రజలు కోరుకుంటున్నారు కానీ దేవాదాయ శాఖ కమిషనర్ కి ఇచ్చిన అర్జీలో 12 సెంట్లు మాత్రమే పలకరించడం కాదని మిగిలిన భూముల విషయం కూడా రికార్డ పూర్వముగా తీసుకొని తిరిగి ఎండోమెంట్ బోర్డు కమిషనర్ కి ఫిర్యాదు చేసినట్లయితే స్వామి వారి ఆస్తులు కాపాడే వ్యక్తులు అవుతారని ఎమ్మార్పీఎస్ నాయకులకు ప్రజలు విజ్ఞప్తి చేస్తున్నారు అదేవిధంగా ఈ సర్వే నెంబర్ లో ఉన్న 26 ఎకరాల 35 సెంట్లు భూములను అన్యాక్రాంతం నుంచి కాపాడి దేవుడికి సంబంధించిన విలువైన భూములను స్వామివారికి అప్పుజెప్పేందుకు ఎమ్మార్పీఎస్ నాయకులు శతవిధాల ప్రయత్నాలు చేసి ఎండోమెంట్ బోర్డ్ అధికారులపై ఒత్తిడి తెచ్చి స్వామివారి ఆస్తులు కాపాడే విధంగా చర్యలు తీసుకుంటారని ఎమ్మార్పీఎస్ నాయకులకు ప్రజలు స్వామి వారి భక్తులు విజ్ఞప్తి చేస్తున్నారు ప్రభుత్వంపై ఒత్తిడి తెచ్చి స్వామి వారి భూములు కాపాడవలసిన నైతిక బాధ్యత ఎమ్మార్పీఎస్ నాయకులపై ఆధారపడి ఉందని శ్రీ వరాహ లక్ష్మీనరసింహస్వామి భక్తులు కోరుకుంటున్నారు అదేవిధంగా వీరు నిన్న ఎండోమెంట్ కమిషనర్ కి ఇచ్చిన వినతి పత్రములో కేవలం 12 సెంట్లు మాత్రమే పొందుపరిచారని ఈ విషయం గమనించగలరని కోరుకుంటున్నారు ప్రజలు 605 బార్ లో 26 ఎకరాల 35 సెంట్లు భూమి పైన తెలిపిన సర్వే నెంబర్లలో శ్రీ వరాహ లక్ష్మీనరసింహస్వామి భూమి కలదు. ఈ భూమి విలువ సుమారు కొన్ని కోట్ల రూపాయల విలువ కలిగిన ఆస్తులు స్వామి వారికి సంబంధించినవి కాబట్టి ఎమ్మార్పీఎస్ నాయకులు పై విషయంపై కాస్త పెద్ద మనసుతో ఆలోచించి శ్రీశ్రీశ్రీ వరాహ లక్ష్మీనరసింహస్వామి భూములు ఇదే సర్వే నెంబర్లలో మొత్తం విస్తీర్ణం తిరిగి వినతి పత్రంలో పొందుపరిచి ప్రకాశం జిల్లా ఒంగోలు ఎండోమెంట్ బోర్డ్ కమిషనర్ కి వినతిపత్రం ద్వారా ఇచ్చి స్వామి వారి ఆస్తులు కాపాడే విధంగా చర్యలు తీసుకోవాలని స్వామి వారి భక్తులు ఎంఆర్పిఎస్ నాయకులకు విజ్ఞప్తి చేస్తున్నారు ఏది ఏమైనప్పటికీ ఎమ్మార్పీఎస్ నాయకులు శ్రీ వరాహ లక్ష్మీనరసింహస్వామి భూములు సంబంధిత అధికారులపై ఒత్తిడి తెచ్చి కాపాడగల వారిని ప్రజలు కోరుకుంటున్నారు


# అనధికార లేఔట్ల చర్యలపై పై 14 మండలాల సెక్రటరీలకు శిక్షణ




అమలాపురం **నివాస్ న్యూస్ ప్రతినిధి** ఏప్రియల్ 4: అర్బన్ డెవలప్మెంట్ అథారిటీ పరిధిలో ఉన్న 14 మండలములలోని 231 గ్రామ పంచాయతీ సెక్రటరీలకు అనధికార లే అవుట్ల పై కఠిన చర్యలు తీసుకొను విధానము,భవన నిర్మాణ అనుమతులలో పాటించవలసిన నియమ నిబంధనలకు సంబంధించి శిక్షణ ఇవ్వడం జరిగింది. ఈ సందర్భముగా వైస్-చైర్ పర్సన్, అమలాపురం అర్బన్ డెవలప్మెంట్ అథారిటీ జాయింటు కలక్టర్ నిశాంతి. టి. మాట్లాడుతూ అమలాపురం అర్బన్ డెవలప్మెంట్ అథారిటీ పరిధిలోని అన్ని గ్రామ పంచాయతీ లలోను ఆన్ లైన్ లో మాత్రమె భవన నిర్మాణ అనుమతులు ఇవ్వవలసి ఉంటుందని, అనుమతులు లేని భవన నిర్మాణములు మరియు అమలాపురం అర్బన్ డెవలప్మెంట్ అథారిటీ వారి అనుమతులు లేకుండా వేస్తున్న అనధికార లే-అవుట్లు అన్నిటి పైన కఠిన చర్యలు తీసుకొని అమలాపురం అర్బన్ డెవలప్మెంట్ అథారిటీ మరియు గ్రామముల ప్రణాళికా బద్ధమైన అభివృద్ధికి కృషి చేయాలని పంచాయతీ సెక్రటరీలకు సూచించారు. మరియు ప్రభుత్వ అనుమతి పొందిన లే అవుట్ల ప్లాట్లు కొనుగోలు చేస్తే, సదరు ప్లాట్ల లో రోడ్లు, కాలువలు, వీధి దీపాలు, పార్కులు ఏర్పాట్లు, మొదలగు అన్ని మౌలిక సదుపాయాలు ఉంటాయని, సదరు లే అవుట్ల లో ప్లాట్లు కొనుగోలు చేయడం వలన ప్రజలకు అన్ని సదుపాయాలు అందు బాటు లో ఉంటాయని వారికి మేలు జరుగుతుందని తెలియ జేశారు.పంచాయితీ సెక్రటరీలకు వారి పరిదిలోలేని భవన నిర్మాణ అనుమతులు, లే-అవుట్ల అనుమతులు ఇవ్వరాదని అట్లు చేసిన వారిపై క్రమశిక్షణ చర్యలకు సిఫార్సు చేయడం జరుగుతుందని హెచ్చరించారు. అల్లాడ స్వామి నాయుడు , అమలాపురం అర్బన్ డెవలప్ మెంట్ అథారిటీ చైర్మన్ మాట్లాడుతూ ప్రభుత్వం అమలాపురం పట్టణానికి మాస్టర్ ప్లాను ఆమోదించిందని, పట్టణాన్ని ప్రణాళికా బద్దంగా అభివృద్ధి చేయ దానికి మార్గం సుగమం అయిందని తెలియ జేశారు. అముడాకి రావల్సిన నిధులు అన్నీ చేకూరితే ఆ నిధులను తిరిగి పార్కులు, సుందరీ కరణ పనులు, వాకింగ్ ట్రాక్స్ మొదలగు అభివృద్ధి కార్య క్రమాలు చేపట్ట దానికి వీలు కలుగు తుంది అని తెలియ జేశారు. ప్రభుత్వ ఉద్యోగులు ఈ వ్యవస్త లో శాశ్వతం గా ఉంటారని కావున ప్రతి ఒక్క ప్రభుత్వ ఉద్యోగి నిబంధన లకు అను గుణంగా పని చేయాలని తెలియ జేశారు. ఈ కార్య క్రమంలో డిస్ట్రిక్ట్ పంచాయితీ అధికారి డి.శాంత లక్ష్మి ప్రసంగిస్తూ ప్రతి ఒక పంచాయితీ కార్యదర్శి కచ్చితం గా నిబంధనల ప్రకారం పని చెయ్యాలని , తప్పులు చేసి, క్రమ శిక్షణా చర్యలు తీసుకొనే పని కల్పించ వద్దని కోరారు.శిక్షణ కార్యక్రమంలో అమ్ముడ ప్లానింగ్ అధికారి సత్యమూర్తి ద్వారా ఇవ్వడం జరిగింది.ఈ కార్యక్రమమునకు 231పంచాయితీ లకు సంబంధించిన పంచాయితీ సెక్రటరీ లు, జిల్లా పంచాయతీ అధికారి డి.శాంత లక్ష్మి, ఏవో వి ఎస్ చిట్టి బాబు, ఏ పీ ఓ పి ఉమా మహేశ్వర రావు తదితరులు హాజరైనారు.

ఈ శిక్షణా కార్యక్రమం శ్రీ అల్లాడ స్వామి నాయుడు చైర్ పర్సన్ అముడ,కలెక్టర్, ఆడిషనల్ జిల్లా మెజిస్ట్రేట్ ,వైస్-చైర్ పర్సన్, అమలాపురం అర్బన్ డెవలప్మెంట్ అథారిటీ వారి నేతృత్వం లో నిర్వహించడం జరిగిందని,వైస్-చైర్ పర్సన్ అమలాపురం అర్బన్ డెవలప్మెంట్ అథారిటీ, వారు ఒక ప్రకటనలో పేర్కొన్నారు.

# రుహాని టాలెంట్ గుర్తించాల్సిందే..!



చి.ల.సౌ సినిమాతో తెలుగు తెరకు పరిచయమైన భామ రుహాని శర్మ. ఆ సినిమాలో స్ట్రాంగ్ ఉమెన్ గా రుహాని నటనకు మంచి మార్కులు పడ్డాయి. ఒక్క మూవీతోనే యూత్ లో రుహానికి మంచి ఫాలోయింగ్ ఏర్పడింది. ఇక ఆ తర్వాత రుహాని హిట్ సినిమాలో కూడ నటించింది. శైలేశ్ డైరక్షన్ లో విశ్వక్ సేన్ హీరోగా వచ్చిన హిట్ మూవీ కూడా అమ్మడి ఖాతాలో మరో హిట్ పడేలా చేసింది. ఆ తర్వాత డర్టీ హరి నూటొక్క జిల్లాల అందగాడు సినిమాల్లో కూడా నటించింది ఈ భామ. ఇక్కడే కాకుండా బాలీవుడ్ లో మ్యూజిక్ వీడియోలో కూడా రుహాని అదరగొట్టేసింది. ప్రస్తుతం ఆగ్రా మీట్ క్యూట్ సినిమాల్లో నటిస్తున్న రుహాని శర్మ గ్లామర్ షో చేయడంలో మాత్రం వెనకడుగు వెయట్లేదు. అమ్మడు చేస్తున్న ఈ షోకి రోజు రోజుకి తన ఫాలోవర్స్ పెరుగుతూ వస్తున్నారు. స్కిన్ షోలో నావెల్టీని జోడీస్తూ రుహాని చేస్తున్న ఫోటో షూట్ కి ప్రత్యేక ఆకర్షణ అవుతున్నారు నెటిజెన్లు. అంతేకాదు లేటెస్ట్ గా ఓ సాంగ్ కి డ్యాన్స్ చేస్తూ వీడియో చేసింది అమ్మడు. ఆ వీడియోని తన ఇన్ స్టా రీల్స్ లో షేర్ చేసింది. ఛాన్స్ దొరికితే ఎలాగోలా ప్రేక్షకులను మెప్పించాలని చూస్తున్న రుహాని శర్మ ప్రయత్నాలు వర్క్ అవుట్ అవుతున్నాయని చెప్పొచ్చు. అందం అభినయం రెండు కలగలిపి ఉన్న రుహానికి ఇంకా ఆశించిన స్థాయిలో గుర్తింపు రాలేదని చెప్పొచ్చు. తనకి ఇచ్చిన పాత్రలో మెప్పిస్తూ వస్తున్న రుహాని శర్మ స్టార్ సినిమా ఛాన్సుల కోసం ఎదురుచూస్తుంది. లేటెస్ట్ ఇన్ స్టా రీల్స్ తో సోషల్ మీడియాలో వైరల్ గా మారిన రుహాని శర్మ.

# ఈ వెయిటింగ్ దేనికోసం అమ్మడు..?



రెండు బ్యాక్ టు బ్యాక్ హిట్లతో మృణాల్ అదరగొట్టగా ఇక టాలీవుడ్ లో అమ్మడికి తిరుగులేదని అనుకున్నారు. సీతారామం సినిమాతో తెలుగు ప్రేక్షకులకు మెప్పించిన బ్యూటీ మృణాల్ ఠాకూర్ అంతకుముందు బాలీవుడ్ సీరియల్స్ తో పాటు సినిమాలు కూడా చేసినా రాని క్రేజ్ అమ్మడికి సీతారామం తో వచ్చింది. సినిమాలో సీతామహాలక్ష్మి, నూర్జహాన్ పాత్రల్లో మృణాల్ అదరగొట్టేసింది. టాలీవుడ్ కి మరో స్టార్ హీరోయిన్ వచ్చిందని అందరు ఫిక్స్ అయ్యారు. సీతారామం తర్వాత నానితో హాయ్ నాన్న సినిమా చేసింది అమ్మడు. ఆ సినిమాలో కూడా తన నటనతో ఇంప్రెస్ చేసింది. రెండు బ్యాక్ టు బ్యాక్ హిట్లతో మృణాల్ అదరగొట్టగా ఇక టాలీవుడ్ లో అమ్మడికి తిరుగులేదని అనుకున్నారు. సూపర్ ఛాన్స్ కొట్టేసిన శివానీ కానీ విజయ్ దేవరకొండతో చేసిన ఫ్యామిలీ స్టార్ సినిమా డిజప్పాయింట్ చేసింది. ఆ సినిమా హిట్ అయితే పరిస్థితి ఎలా ఉండేదో కానీ ఆ సినిమా ఫ్లాప్ అవ్వడం వల్ల మృణాల్ కెరీర్ రిస్క్ లో పడింది. రెండు హిట్లు పడినప్పుడు కాదు ఒక్క ఫ్లాప్ పడగానే బ్యాడ్ లక్ వెంటాడుతుంది. అందుకే తెలుగులో అమ్మడికి చేతిదాకా వచ్చిన సినిమాలు చేజారిపోయాయి. పోనీ బాలీవుడ్ లో ఏమైనా వరుస ఆఫర్లు ఉన్నాయా అంటే అక్కడ అరకొర అవకాశాలే తప్ప పెద్దగా ఛాన్స్ లు రావట్లేదు. ఐతే తెలుగులో కొన్ని ఆఫర్లు వస్తున్నా కూడా మృణాల్ వాటిని వెయిటింగ్ లో పెట్టినట్టు తెలుస్తుంది. మరి కెరీర్ అటు ఇటుగా ఉన్నప్పుడు కూడా ఈ వెయిటింగ్ లు గట్రా దేనికన్నది అర్థం కావట్లేదు. ఐతే ఒక ఆఫర్ కి ఓకే చెప్పాక దానికంటే బెటర్ ఆఫర్ వస్తే కష్టం కదా అని మృణాల్ భావిస్తుంది. ఐతే అలా వెయిట్ చేస్తూ ఆఫర్లను హోల్డ్ లో పెడుతూ వస్తే ఇక ఉన్న ఆ ఒక్క ఛాన్స్ కూడా చేజారే అవకాశం ఉంటుంది. కథల విషయంలో నచ్చక వెయిట్ చేయడం మంచి విధానమే కానీ మరీ మృణాల్ ఠాకూర్ ఇలా రెండు హిట్లు ఒక ఫ్లాప్ పడగానే డీలా పడిపోవడం ఆమె ఫ్యాన్స్ ని కన్ ఫ్యూజ్ చేస్తుంది. మృణాల్ మళ్లీ తిరిగి తెలుగులో వరుస సినిమాలు చేయాలని ఆమె ఫాలోవర్స్ కోరుతున్నారు. ఐతే సినిమాల పరంగా దూరంగా ఉంటున్నా అమ్మడు ఫోటో షూట్స్ తో ఆడియన్స్ కు రెగ్యులర్ గా టచ్ లోనే ఉంటుంది. తప్పకుండా మృణాల్ కి మళ్లీ మంచి అవకాశాలు రావాలని ఆమె ని ఇష్టపడే ఆడియన్స్ కోరుతున్నారు.

# అమ్మకు అచ్చు గుద్దిన అందం హీరోయిన్గా!



కోలీవుడ్ లో ఇప్పటికే మామ్ క్రేజ్ తో కొంత మంది భామలు హీరోయిన్లగా ఎంట్రీ ఇచ్చిన సంగతి తెలిసిందే. కోలీవుడ్ లో ఇప్పటికే మామ్ క్రేజ్ తో కొంత మంది భామలు హీరోయిన్లగా ఎంట్రీ ఇచ్చిన సంగతి తెలిసిందే. రాధ కుమార్తెలిద్దరు కార్తీక, తులసి ఇద్దరు ఎంట్రీ ఇచ్చారు. కానీ ఇండస్ట్రీలో వాళ్లు సక్సెస్ కాలేదు. కొన్ని సినిమాలు చేసి వెనుదిరిగారు. అలాగే యాక్షన్ కింగ్ అర్జున్ కుమార్తె ఐశ్వర్య కూడా లాంచ్ అయింది. కానీ ఆమె కూడా నిలదొక్కుకోలేకపోయింది. వివాహం చేసుకుని ఓఇంటిదైంది. కార్తిక కూడా పెళ్లి చేసుకుని స్థిరపడింది. ఇలా కెలికితే కొంత మంది భామల పేర్లు తెరపైకి వస్తాయి. అయితే ఇప్పుడా సెంటిమెంట్ ని బ్రేక్ చేస్తూ ముందకు సాగాల్సిన బాధ్యత ఈ నయ వారసురాళ్లపై ఉంది. సుందర్ .సి-ఖుష్బూలకు ఇద్దరు అందమైన కుమార్తెలు అవంతిక, ఆనందిత ఉన్నారు. అవంతిక అయితే అచ్చంగా అమ్మనే పోలి ఉంటుంది. ఖుష్బూ నోట్లో నుంచి ఊడిపడినట్లే ఉంటుంది. ఇటీవలే ఇద్దరు చదువులు కూడా పూర్తి చేసారు. ఈ నేపథ్యంలో అవంతిక మ్యాకప్ వేసుకోవడానికి రెడీ అవుతోంది. తాజాగా అమ్మడు ఓ ఫోటోషూట్ లో పాల్గొంది. బ్రౌన్ కలర్ బ్లౌజ్ పై షర్ట్ ధరించి నేలపై కూర్చుని కెమారాకి వివిధ భంగిమల్లో ఫోజులిచ్చింది. కవ్వించే కిల్లర్ లుక్ లో కట్టిపడేసింది. అమ్మడి ఎదపై సొగసైన టాటూ తో వావ్ అనిపించింది.

## నివాస్ న్యూస్ సినిమా

# ఇలా కూడా మెంటల్ ఎక్కించేస్తున్న బ్యూటీ..!




ఆల్రెడీ కోలీవుడ్ లో సినిమాలతో పాటుగా వివాదాల్లో కూడా నిలిచిన అందాల భామ నివేదా పేతురాజ్ తెలుగులో వివేక్ ఆత్రేయ డైరెక్ట్ చ్జేసిన మెంటల్ మదిలో సినిమాతో ఎంట్రీ ఇచ్చింది. ఆ సినిమా హిట్ అవడం వల్ల ఆ డైరక్టర్ తీసిన బ్రోచేవారెవరురా సినిమాలో కూడా ఆమెని రిపీట్ చేశాడు. ఇక అప్పటినుంచి తెలుగులో వరుస సినిమాలు చేస్తూ వస్తుంది నివేదా పేతురాజ్. తెలుగుతో పాటుగా తమిళ సినిమాల్లో కూడా దూసుకెళ్తున్న నివేదా పేతురాజ్ కేవలం సినిమాలే కాదు సోషల్ మీడియా ఫోటోస్ తో కూడా తన ఫాలోవర్స్ ని అలరిస్తుంది.అంతేకాదు అమ్మడికి రేసింగ్ అంటే చాలా ఇష్టం. అందులో కూడా ఆమె నైపుణ్యత సాధించాలని చూస్తుంది. అప్పుడప్పుడు రేస్ క్లబ్ లో కార్ రేస్ చేస్తున్న వీడియోలని షేర్ చేస్తుంది నివేదా పేతురాజ్. అయితే రేసర్ గా ఉండాలంటే ఫిట్ నెస్ కంపల్సరీ అందుకే అమ్మడు సినిమాలు లేని టైం లో ఎక్కువ శాతం జిమ్ లోనే గడిపేస్తుంది. లేటెస్ట్ గా జిమ్ చేస్తున్న వీడియోని షేర్ చేసింది నివేదా పేతురాజ్. పర్ఫెక్ట్ బాడీ షేప్ కోసం నివేదా పేతురాజ్ బాగానే కష్టపడుతుందని చెప్పొచ్చు. నివేదా చేస్తున్న ఈ జిమ్ వర్క్ అవుట్స్ వీడియో తన సోషల్ మీడియాలో పోస్ట్ చేసింది.